జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :264 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 13 జూన్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

టారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



జర్నలిస్ట్ కృష్ణంరాజుకు

## 14 రోజుల రిమాండ్

అమరావతి: రాజధాని అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో జర్నలిస్ట్ వి.వి.ఆర్ కృష్ణంరాజుకు మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. గురువారం మధ్యాహ్నం అతనిని మంగళగిరి కోర్టులో హాజరుపరిచారు. ఈ నెల 26 వరకు అతనికి రిమాండ్ విధిస్తున్నట్లు- కోర్టు ఆదేశించడంతో.. అతనిని గుంటూరు జైలుకు తరలించినట్లు- అధికారులు తెలిపారు. జర్నలిస్ట్ కృష్ణంరాజును బుధవారం రాత్రి

# విమాన దుర్ఘటన మహా విషాదం

ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా

దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు

కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



2లో..




2లో..

## 'తల్లికి వందనం'.. 67 లక్షల మందికి రూ.10,091 కోట్లు

"సంపద సృష్టిస్తాం.. ఆదాయాన్ని పెంచుతామని ముందే చెప్పాం. పెంచిన ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నాం. 'తల్లికి వందనం' పథకం 67 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తున్నాం. దీనికోసం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వెళు _ుంది. గతంలో 'అమ్మఒడి'కి ఉన్న మార్గదర్శకాలే కొనసాగిస్తున్నాం.

# అహ్మదాబాద్ దుర్ఘటన .. ఏపీలో కూటమి ప్రభుత్వం వేడుక వాయిదా

**అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు.**



అమరావతి: అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఈరోజు సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి గురువారం నాటికి ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ఉత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. గుంటూరు జిల్లా అమరావతిలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం ఏం సాధించింది, రాబోయే నాలుగేళ్లలో ఎలాంటి లక్ష్యాలు సాధించాలనుకుంటోంది, ఏ విజన్‌తో అడుగులు ముందుకు వేయనుందన్న అంశాలు ప్రజలకు వివరించేలా ఈ కార్యక్రమం రూపొందించారు. సుపరిపాలన, సమ్మిళిత వృద్ధికి పునరంకితం అయ్యేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, స్వర్ణాంధ్ర విజన్ కార్యాచరణ ప్రణాళిక జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి సభ్యులు, సచివాలయంలోని కీలక అధికారులను ఆహ్వానించారు. ఇవాళ మధ్యాహ్నం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమన ప్రమాదం జరగడంతో ఈ కార్యక్రమం వాయిదా పడింది.



# విహంగ విస్ఫోటం

**గగనంలో ఘోరం.. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం గురువారం కుప్పకూలి మంటల్లో దగ్ధమైంది.**

అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఎయిరిండియా విమానం

265 మంది మృతి

అందులోని 229 మంది ప్రయాణికులు.. 12 మంది సిబ్బంది దుర్మరణం

వైద్యకళాశాల సముదాయంపై పడటంతో మరో 24 మంది మృత్యువాత

మృతుల్లో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ

విమానం నుంచి ప్రాణాలతో బయటపడింది ఒక్కరే

లండన్‌కు బయల్దేరిన నిమిషాల్లోనే దుర్ఘటన

అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని మేఘానీనగర్‌లో ఉన్న బీజే వైద్య కళాశాల వసతి గృహంపై కూలిన విమానం

అహ్మదాబాద్: గగనంలో ఘోరం.. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం గురువారం కుప్పకూలి మంటల్లో దగ్ధమైంది. మధ్యాహ్నం 1.38 గంటలకు టేకాఫ్ అయిన విమానం ఇంకా విమానాశ్రయానికి దగ్గర్లో ఉన్నప్పుడే ఏదో సమస్య తలెత్తడంతో పైలట్లు పూర్తిస్థాయి అత్యవసర పరిస్థితిని ప్రకటించే 'మేడే కాల్' ఇచ్చారు. అది అకస్మాత్తుగా కిందికి దిగిపోవడం మొదలైంది. పైలట్లతో సంప్రదించడానికి గగనతల రద్దీ నియంత్రణ (ఏటీసీ) విభాగం ప్రయత్నించినప్పటికీ స్పందన రాలేదు. తిరిగి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకునేందుకు ప్రయత్నించిన ఏఐ171 విమానం.. అత్యంత తక్కువ ఎత్తుకు వచ్చి, కొన్ని సెకన్లలోనే విమానాశ్రయ వెలుపల మేఘానీనగర్‌లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస ప్రాంతం వద్ద కూలిపోయింది. అగ్నిగోళాన్ని తలపించేలా మంటలు చెలరేగాయి. దట్టమైన నల్లని పొగలు అలముకున్నాయి. దుర్ఘటన జరిగినప్పుడు విమానంలో 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు సహా 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఒక్క ప్రయాణికుడు గాయాలతో బయటపడగా మిగిలినవారంతా ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణీ (68) కూడా ఉన్నారు. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు ఆయన వెళ్తున్నప్పుడు ఈ దుర్ఘటన జరిగింది.

**మెడికోలు సహా పౌరులపై మృత్యుపంజా**

విమానం కూలిన ప్రాంతంలోని బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయం బాగా ధ్వంసమై, 24 మంది మృత్యువాత పడ్డారని భావిస్తున్నారు. వారిలో ఎక్కువమంది మెడికోలు. మృతుల సంఖ్యను అధికారికంగా బయటపెట్టలేదు. ప్రమాద దృశ్యాన్ని మొబైల్ ఫోన్లో ఒకరు రికార్డు చేయగా అది నిమిషాల్లో వైరల్ అయింది. ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. 'విమాన ప్రమాదాల దర్యాప్తు మండలి' (ఏఏఐబీ) ద్వారా విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు హుటాహుటిన ప్రమాద స్థలికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షించారు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. దీంతో డీఎన్‌యే పరీక్ష ద్వారా వాటిని గుర్తించి, కుటుంబ సభ్యులకు అప్పగించాలని నిర్ణయించినట్లు అమిత్ షా చెప్పారు. రాత్రి పొద్దుపోయే సమయానికి 265 మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అహ్మదాబాద్‌లో లోహ విహంగాలు ఇంత భారీ ప్రమాదానికి గురికావడం ఇది రెండోసారి. 1988 అక్టోబరు 19న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఈ విమానాశ్రయంలో దిగుతూ కుప్పకూలగా దానిలో ఉన్న 130 మందీ మృత్యువాత పడ్డారు. ఇలా టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కూలిపోవడంతో చెలరేగిన మంటలుఅనంతరం అలముకున్న పొగ625 అడుగుల ఎత్తులో ఉండగా.. 'ఫ్లైట్ రాడార్ 24' ప్రకారం లండన్ విమానం 625 అడుగుఎత్తులో ఉండగా ఏటీసీతో సంబంధాలు తెగిపోయాయి. మధ్యాహ్నం 1.39 సమయంలో పూర్తిగా కిందికి దిగిపోతూ మొదట ఓ చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. విమానంలో ఒక భాగం ఓ ఐదంతస్తుల భవంతిని ఢీకొట్టింది. ఆ సమయంలో పేలుడులాంటి శబ్దం వినిపించిందని, అప్పుడే విమానానికి, భవనానికి మంటలు అంటుకున్నాయని ప్రత్యక్ష సాక్షి తెలిపారు. ఈ బోయింగ్ డ్రీమ్ లైనర్‌లో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. 6,817 కిలోమీటర్ల ప్రయాణం కావడంతో విమానంలో 1,25,000 లీటర్ల పైచిలుకు ఇంధనం ఉంది. దీనికి మంటలు అంటుకోవడంవల్ల ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని, విపరీతమైన వేడి కారణంగా ఇంకెవరూ ప్రాణాలతో మిగిలే అవకాశం లేదని అమిత్‌షా చెప్పారు. దుర్ఘటనలో మరికొన్ని భవనాలూ దెబ్బతిన్నాయి. కొన్నింటికి మంటలు వ్యాపించాయి. కార్లు సహా పలు వాహనాలు కాలిపోయాయి. ఘటనా స్థలానికి అగ్నిమాపక శకటాలు, ఎన్డీఆర్ఎఫ్ బలగాలను తరలించారు. మృతుల కుటుంబ సభ్యులను అహ్మదాబాద్‌కు తీసుకువెళ్లేందుకు దిల్లీ, ముంబయి నుంచి ఒక్కో ప్రత్యేక విమానాన్ని ఎయిరిండియా ఏర్పాటు చేసింది.

**రూ.కోటి చొప్పున పరిహారం**

ప్రమాద ఘటనపై ఎయిరిండియా ఛైర్‌పర్సన్, టాటా సన్స్ గ్రూపు ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఒక్కో కుటుంబానికి రూ.కోటి చొప్పున పరిహారం చెల్లిస్తామని ప్రకటించారు. "ప్రమాద ఘటన తీవ్రంగా కలచివేసింది. ఆ బాధను వ్యక్తపరచడానికి మాటలు కూడా రావడం లేదు. ప్రమాదంలో ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి. ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి గ్రూపు తరఫున రూ.కోటి చొప్పున అందజేయనున్నాం. గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా మేమే భరిస్తాం. వారి సంరక్షణ బాధ్యత కూడా మాదే. బీజే మెడికల్ హాస్టల్ నిర్మాణానికి మా వంతుగా తోడ్పాటు అందిస్తాం" అని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. విమాన ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డ విశ్వాస్ కుమార్ రమేశ్

**పైలట్‌కు సుదీర్ఘ అనుభవం**

ప్రమాదానికి గురైన విమానానికి కెప్టెన్‌గా సుమీత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) తెలిపింది.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్‌ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీగా జె.శంకరయ్యను నియమించింది. తెలంగాణ భవన్ ముఖ్య కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బదిలీ చేసింది. సమాచార కమిషన్ సెక్రటరీగా భారతీ లకపతినాయక్‌ను నియమించింది. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డిని బదిలీ చేసింది. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీగా రాజీవ్‌గాంధీ హనుమంతును నియమించింది.
స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ నవీన్ నికోలస్‌ను బదిలీ చేసింది. ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కె. శివకుమార్ నాయుడును నియమించింది. ఇక సాధారణ పరిపాలన శాఖ సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని బదిలీ చేసింది. జి. సృజనకి మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయ, సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్. శివశంకర్‌ను నియమించింది.

# యూపీఐ లిమిట్ రూ.5 లక్షలకు పెంపు..

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా సెక్యూరిటీల మార్కెట్లో చెల్లింపులు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తెలిపింది. సురక్షితంగా, సమర్థవంతంగా చెల్లింపులు చేసేందుకు, మోసగాళ్ల నుంచి చట్టబద్ధమైన ఆర్థిక ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. యూపీఐ చెల్లింపుల పరిమితిని రూ. 5 లక్షలకు పెంచనున్నట్లు తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

ప్రస్తుతం దేశీయ డిజిటల్ చెల్లింపుల్లో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)దే అగ్రస్థానం. నిత్యం కోట్లల్లో ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టేందుకు సైతం యూపీఐ అనుమతించారు. అయితే, యూపీఐ




ద్వారా మోసాలు పెరుగుతున్న క్రమంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. సెక్యూరిటీల మార్కెట్‌లో చెల్లింపులు సురక్షితంగా, సమర్థవంతంగా ఉండేందుకు, మోసగాళ్ల నుంచి ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని తెలిపింది. తమ వద్ద నమోదు చేసుకున్న ఆర్థిక ఇంటర్మీడియరీల కోసం ప్రత్యేక యూపీఐ అడ్రస్ రూపొందించాలనుకుంటున్నట్లు తెలిపింది. ఇలా చేయడం ద్వారా ఇన్వెస్టర్లు నమోదిత కంపెనీలకు మాత్రమే చెల్లిస్తున్నామని సులభంగా నిర్ధారించుకునేందుకు అవకాశం లభిస్తుందని సెబీ తెలిపింది. క్యాపిటల్ మార్కెట్ ట్రాన్సాక్షన్ల కోసం యూపీఐ పేమెంట్ల పరిమితిని రోజుకు రూ. 5 లక్షలకు పెంచాలనుకుంటున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఈ పరిమితి రోజుకు రూ. 2 లక్షలుగా ఉంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో చర్చలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఈ ప్రతిపాదనలపై సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. ఫిబ్రవరి 21వ తేదీలోగా ప్రజల నుంచి అభిప్రాయాలు కోరింది.

మార్కెట్లో చెల్లింపులకు యూపీఐ విధానాన్ని 2019 లో తొలిసారి అందుబాటు లోకి తీసుకొచ్చింది సెబీ. అయితే, యూపీఐ చెల్లింపుల ద్వారా మోసాలు ఎక్కువయ్యాయి. పలు నమోదు కాని కంపెనీలు ఇన్వెస్టర్లను తప్పుదారి పట్టించి, మోసపూరితంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. ఈ సమస్య రోజు రోజుకు పెరుగుతుండడంతో పరిష్కరించేందుకు ప్రతి నమోదిత ఇంటర్మీడియరీ కోసం ప్రత్యేక ఆల్ఫాన్యూమరిక్ యూపీఐ ఐడీ రూపొందించాలని సెబీ ప్రతిపాదించింది. సరైన ఇంటర్మీడియరీకే యూపీఐ పేమెంట్లు చేరినట్లు నిర్ధారించుకునేందుకు వీలుపడుతుందని తెలిపింది. నిర్ధారణ కోసం పచ్చ రంగు త్రికోణాకారంలో, థమ్స్ అప్ చిహ్నాన్ని పంపుతారు. ఇలా త్రికోణాకారం, థమ్స్ అప్ గుర్తులు రాలేదంటే అనధికార సంస్థకు చెల్లింపులు చేసినట్లు నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.

# ఒక్క కారణంతో సెన్సెక్స్ 700 డౌన్..!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఇవాళ సెన్సెక్స్ ఏకంగా 700 పాయింట్ల వరకు కోల్పోయింది. దలాల్ స్ట్రీట్‌పై ప్రభావం చూపిన అంశాలను ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఈ వారాన్ని దేశీయ స్టాక్ మార్కెట్లో నష్టాలతో ప్రారంభించాయి. కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తొలిరోజు ట్రేడింగ్ అనుకూలంగా ఉంటుందని అంతా భావించినా ట్రంప్ రూపంలో పిడుగుపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ పాలసీ ప్రకటించిన క్రమంలో అది వివిధ దేశాల మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అనిశ్చితి నెలకొంది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో దేశీయ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు భారీగా పడిపోయాయి. ఒక దశలో సెన్సెక్స్ 700 పాయింట్లకుపైగా నష్టపోయింది.

బడ్జెట్ రోజు శనివారం ట్రేడింగ్ సెషన్‌లో 77,506 వద్ద ముగిసిన సెన్సెక్స్ సోమవారం నాటి ట్రేడింగ్‌లో 77,064 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. ఆ తర్వాత 76,756 కనిష్ఠ స్థాయని తాకింది. ఆ తర్వాత మధ్యాహ్నం 1.30 గంటల సమయం కాస్త కోలుకుని సెన్సెక్స్ 350 పాయింట్ల నష్టంతో 77 వేల 156 వద్ద ట్రేడింగ్ అవుతోంది. అలాగే నిఫ్టీ 50 ఇండెక్స్ 143 పాయింట్లు కోల్పోయి 23,338 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ బ్యాంక్స్ ఇండెక్స్ 0.59 శాతం నష్టపోగా నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1.27 శాతం నష్టపోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలు పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో వాణిజ్య యుద్ధం తప్పదన్న సంకేతాలు వస్తున్నాయి. అది అంతర్జాతీయ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించింది. ఆసియా మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. జపాన్ నిక్కీ, కొరియా కోస్పీ 3 శాతానికిపైగా నష్టపోయాయి. మరోవైపు.. భారత రూపాయి మారకం విలువ తొలిసారి రూ.87 మార్క్ దాటింది. ట్రంప్ టారిఫ్ పాలసీతో డాలర్ బలపడడంతో రూపాయి విలువ పడిపోయింది. వీటితో పాటుగా విదేశీ పెట్టుబడిదారులు తమ నిధులను దేశీయ మార్కెట్ల నుంచి మళ్లిస్తుండడమూ ఒక కారణంగా తెలుస్తోంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీలో బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, విప్రో, ఐచర్ మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు సగటున 2.50 శాతం లాభంతో కొనసాగుతున్నాయి. అయితే, లార్సెన్, ఓఎన్‌జీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, బీపీసీఎల్, కోల్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటార్స్, వంటి ప్రధాన కంపెనీల షేర్లు 3 శాతానికిపైగా నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

## పార్టీల్లో ప్రజాస్వామ్యం బలపడాలి !

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి ఏనాడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు. కుటుంబం అదుపులో పార్టీ ఉన్నా ఉమ్మడి నిర్ణయాలు, ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతోంది. గతేడాది కూటమిగా జనసేన, బిజెపితో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరవాత కూడా తెలుగుదేశం పార్టీ ఏనాడూ ప్రజాస్వామిక గీతను దాటలేదు. లోకేష్‌ను తన వారసుడిగా పార్టీలో ఎదిగేలా చేస్తున్నా..టిడిపి ఎప్పుడూ ప్రజల పక్షంగానే సాగుతోంది. పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపిల కలయికతో ఇప్పుడు ఎపిలో కూటమి ఓ మంచి పాలన అందించగలుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం ఇంకా అధిష్టానం అడుగులకు మడుగులు ఒత్తుతూ సాగుతోంది. కాంగ్రెస్ తన విధానాలు మార్చుకోవడం లేదు. పార్టీ సోనియా కుటుంబం కబంధ హస్తాల్లో ఉండడం వల్ల ప్రతి నిర్ణయానికి స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం లేదు. అందుకే సిఎం రేవంత్ రెడ్డి ప్రతి చిన్ని విషయానికి ఢిల్లీకి పరుగెత్తాల్సి వస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఏడాదిన్నర దాటిన తరవాత చేపట్టినా, శాఖల కేటాయింపు కూడా మళ్లీ అధిష్టానం నిర్ణయంతో వారి కనుసన్నల్లోనే సాగాయి. బిఆర్‌ఎస్‌లో కూడా కెసిఆర్, కెటిఆర్ నిర్ణయాలే ఫైనల్. వారికీ కాంగ్రెస్‌కు పెద్దగా తేడా ఉండదు. కానీ తెలుగుదేశంలో పోలిట్ బ్యూరో,కార్యవర్గం తదితర ఏర్పాట్లు ఉన్నాయి. భారతదేశం పునాదులే ప్రజాస్వామి క వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంతకాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్థానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయంతో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది. ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. రాజకీయాల్లో ఒకప్పుడు పెత్తందారులే ఉండేవారు. ఎన్టీఆర్ వచ్చాక పరిస్థితి మారింది. బడుగు,బలహీన వర్గాలు ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచిన పార్టీగా ఇప్పటికీ టిడిపి ప్రధాన భూమిక పోషిస్తోంది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించడం వెనక ఆయన శ్రమ ఉంది. అలాగే ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా.. ఎందరో వెళ్లినా, అధికారంలో ఉన్నా, అధికారంలో లేకున్నా పార్టీ మాత్రం ప్రజాస్వామ్య విలువలు చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తేడాది మరోమారు టిడిపి అధికారంలోకి వచ్చింది. జగన్ ఐదేళ్ల పాటు ఎంతగా వేధంచినా, రాష్ట్రాన్ని పక్కదాని పట్టించి అభివృద్ధిని పక్కన పడేసినా టిడిప తన పోరాటాన్ని వీడలేదు. కాలనుగణంగా ఎన్‌డిఎతో
కలసి పోరాడింది. అంతిమంగా ఎపి అభివృద్ధి లక్ష్యంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. కానీ తెలంగాణలో బిఆర్‌ఎస్ నిత్యం సంక్షోభాలతో సాగుతోంది. కేవలం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే నేతలు వెన్నంటి ఉన్నారు. కెసిఆర్ నిరంకుశ విధానాలు ఆ పార్టీని దెబ్బతీసాయి. ఈ విధానాలపై ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. జగన్ లాగే అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలను అనుసరించారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని ఎన్నికల్లో ఓడించారు. కానీ అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా తన విధానాలు మార్చుకోకుండా ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా.. అవే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపిని కూడా ప్రజలు దూరం చేసుకుంటారని. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా గతేడాది ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు.

# బ్రెజిల్ విమాన ప్రమాదం.. 'మంచు పేరుకుపోవడమే' కారణమా?





ఇంటర్నెట్ డెస్క్: బ్రెజిల్ లోని సావోపాలోలో ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. 61 మందితో వెళుతున్న 'వో పాస్' విమానయాన సంస్థకు చెందిన విమానం విన్హెడో నగరంలోని నివాస ప్రాంతంలో కూలిపోవడంతో అందులోని వారంతా దుర్మరణం చెందారు. ప్రమాద సమయంలో విమానం గింగిరాలు తిరుగుతూ నిట్టనిలువుగా పడిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ప్రమాదంపై బ్రెజిల్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ దుర్ఘటనకు విమానంపై మంచు పేరుకుపోవడమే ప్రాథమిక కారణంగా తెలుస్తోంది. ఈ మేరకు నిపుణులను ఉటంకిస్తూ బ్రెజిల్ మీడియా ఓ కథనం ప్రచురించింది.గాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోవడంతో ఈ 'ఐసింగ్ ' పరిస్థితి ఏర్పడుతుంది. నీటి బిందువులు విమానం రెక్కలు, విండ్ షీల్డ్, ఇంజిన్ వంటి భాగాలపై పడి మంచులా పేరుకుపోతాయి. దీని కారణంగా గతంలోనూ పలుమార్లు విమాన ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. సాధారణంగా ఇలాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు విమానాన్ని ఆటోపైలట్ మోడ్‌లో పెట్టొద్దని ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ పైలట్లను హెచ్చరిస్తూ ఉంటుంది. తాజా ప్రమాదం కూడా దీని కారణంగానే జరిగివుండవచ్చని పలువురు నిపుణులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు."వాతావరణ పరిస్థితులు ఒక్కటే ప్రమాదానికి కారణమని పూర్తిగా చెప్పలేం. కేవలం కూలిన దృశ్యాలను చూసి ఓ కొలిక్కి రాలేం. అయితే, విమానం ఒక్కసారిగా కొన్ని వేల అడుగుల కిందకు వచ్చింది. అలాంటప్పుడు విమానాన్ని మళ్లీ నియంత్రణలోకి తీసుకురావడం దాదాపు అసాధ్యం" అని బ్రెజిల్ ఏవియేషన్ నిపుణులు లిటో సౌసా మీడియాతో అన్నారు. అయితే, ప్రమాదానికి గురైన విమానం గతంలోనూ ఇలాంటి ఐసింగ్ కండీషన్స్‌లో సురక్షితంగా ప్రయాణించినట్లు తెలుస్తోంది. అంతేగాక.. దుర్ఘటనకు ముందు పైలట్లు సాయం కోసం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు ఎలాంటి కాల్ చేయలేదని ఏవియేషన్ అధికారులు వెల్లడించారు.మరోవైపు, ప్రమాదం జరిగిన ప్రాంతంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీశారు. ఘటనాస్థలంలో విమానం బ్లాక్‌బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అది సరిగ్గానే ఉందని, దాన్ని విశ్లేషించి ప్రమాదానికి దారితీసిన కారణాలను తెలుసుకుంటామని అధికారులు వెల్లడించారు.

# ప్రజల సంక్షేమ పాలనకు నేటితో ఏడాది

## ఘనంగా పత్తికొండలో ఏడాది పాలన విజయోత్సవ ర్యాలీ.

## పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్న టిడిపి శ్రేణులు.





తుగ్గలి:ఉదయం న్యూస్:

ప్రజల సంక్షేమ పాలనకు నేటితో ఏడాది పూర్తి కావడంతో కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు విజయోత్సవ ర్యాలీలు ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు గురువారం రోజున తుగ్గలి మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పత్తికొండ లోని ఏడాది పాలన విజయోత్సవ ర్యాలీకు హాజరయ్యారు.పత్తికొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి నాలుగు స్తంభాల కూడలి వరకు పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు ఏడాది పాలన విజయోత్సవ ర్యాలీలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షులు వెంకట్రాముడు చౌదరిలు మాట్లాడుతూ నేటితో ప్రజా సంక్షేమ పాలనకు ఏడాది ముగిసిందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు.కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్రానికి ఎన్నో పెట్టుబడులు,అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వారు తెలియజేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని వారు తెలియజేశారు.ఏడాది పాలనలో సగం పైన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని వారు తెలియజేశారు. ఏడాది పూర్తయిన ప్రజాపాలనకు ప్రజల ఆశీర్వాదం ఎప్పుడు తోడుండాలని వారు తెలియజేశారు.పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శామ్ బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయని వారు తెలియజేశారు.రైతుల సంక్షేమం కొరకు పండించే పంటలకు మద్దతు ధరలు కూడా కల్పించిందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు,మనోహర్ చౌదరి, వెంకటపతి,పత్తికొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రంగా,బర్మా వీరేష్,బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారులు ప్రతాప్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ,మిద్దె రవి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు,రాతన ఈరమ్మ, మైరాముడు తదితర మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉదయం న్యూస్:



ప్రయాణికులను, విద్యార్థులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లు, ఆటోలను నడిపే సమయంలో తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.

బుధవారం రోజు జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ వి, గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లకు వనపర్తి సీఐ, కృష్ణయ్య, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్ వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. . రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే ప్రమాదాల సంఖ్యను తగ్గించగలుగుతామని ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఆటోలను నడపడం, నిర్లక్ష్యంగా రోడ్లపై ఇష్టానుసారంగా ఆటోలను నిలిపివేసి, ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. డ్రైవర్ సీటు వెనక భాగంలో డ్రైవర్ పేరు, ఫోన్ నెంబరును ప్రయాణికులకు కనిపించే విధంగా కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పట్టణంలో కొన్ని రోజులుగా జరుగుతున్నా దొంగతనాల విషయంలో కూడా డ్రైవర్ల అప్రమత్తంగా అనుమానం ఉన్న వ్యక్తులపై కూడా ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేసారు.ఆటోలను అతివేగంగా నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనుక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్సులు, ఇన్సూరెన్స్ తప్పకుండా ఉండేలా తీసుకోవాలన్నారు. తాగి వాహనాలు నడపవద్దని. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే ప్రమాదాల సంఖ్యను తగ్గించగలుగుతామని ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో . వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది , ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంచూరు డిసిసిబి చైర్మన్ పదవితో బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలపడేనా ?

**ఆసక్తిగా చూస్తున్న టిడిపి నాయకులుకార్యకర్తలు25 సంవత్సరాలుగా బద్వేలునియోజకవర్గంలో ఎగరని తెలుగుదేశం పార్టీ జెండా బద్వేలు రిజర్వు అయిన తర్వాత తెలుగుదేశం పార్టీకి గడ్డు కాలం ఒకప్పుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కంచుకోట ఇప్పుడు ఆ పార్టీకి ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో చుక్కలుటిడిపి యువనేత మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి పాదయాత్ర చేసిన ప్రయోజ సున్నా ఇప్పుడు అందరి ఆశలు డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పైనే**

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేలు నియోజకవర్గంలో గత 25 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం లేదు దీనికి అనేక కారణాలు చెప్పవచ్చు
ఒకప్పుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు బద్వేల్ అసెంబ్లీ రిజర్వ్ అయిన తర్వాత జరిగిన 5 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కసారి కూడా తెలుగుదేశం పార్టీ విజయం సాధించలేదు దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి బ్రతికి ఉన్నంత వరకు బద్వేలు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీకి కంచుకోట ఆయన మరణించిన తర్వాత ఆయన కూతురు విజయమ్మకు తెలుగుదేశం పార్టీ టికెట్ ఇచ్చి ఉప ఎన్నికల్లో ఆమెను గెలిపించుకున్నారు ఆ తరువాత తెలుగుదేశం పార్టీకి ఇప్పటివరకు గెలుపు అనేది లేదు తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేలు అసెంబ్లీ స్థానం బిజెపికి ఇవ్వడం జరిగింది తెలుగుదేశం జనసేన పార్టీలు బిజెపి అభ్యర్థికి పూర్తి మద్దతు ఇచ్చిన ఫలితం లేకుండా పోయింది బద్వేలు అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీకి విజయం దోబూచులాడుతుంది రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో బద్వేల్ నియోజకవర్గం సంబంధించి ఆ పార్టీ సీనియర్ నాయకుడు మంచూరు సూర్య నారాయణరెడ్డి కి నామినేట్ పదవి వారం రోజులు క్రితం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవ్వడం జరిగింది సూర్యనారాయణ రెడ్డిని డిసిసిబి చైర్మన్గా నియమించారు ఇప్పుడు సూర్యనారాయణ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ నాయకుల ఆశలన్నీ ఉన్నాయి సమర్థుడైన వ్యక్తికి ముఖ్యమంత్రి జిల్లా స్థాయి పదవి ఇచ్చి తగిన గుర్తింపు ఇచ్చారని పార్టీ నాయకులు కార్యకర్తలు గత వారం రోజులుగా సంబరాలు చేసుకుంటున్నారు సూర్యనారాయణ రెడ్డి అందరికీ కావలసిన వ్యక్తి గత 32 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి సేవలు అందిస్తున్నారు బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు మండలం వేమలూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి ప్రముఖ కాంట్రాక్టర్. బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ గత 25 సంవత్సరాలుగా విజయం సాధించకపోవడానికి రాజకీయ విశ్లేషకులు కూడా ఇప్పటికీ ఒక అంచనాకు రాలేక పోతున్నారు వరుస ఓటములు తెలుగుదేశం పార్టీని కృంగదీస్తున్నాయి ఈ ఎన్నికల్లో తప్పకుండా గెలుస్తామని జరిగిన 5 ఎన్నికల్లో చెప్పుకోవడమే తెలుగుదేశం పార్టీ నాయకుల వంతు అయింది ఫలితంగా ఆ పార్టీ కీలక నాయకులు ప్రజల్లో ముఖ్యంగా పార్టీ నాయకుల్లో పలచ బడుతున్నారు బద్వేలు నియోజకవర్గంలో వరుసగా ఐదు సార్లు తెలుగుదేశం పార్టీ ఓటమి పాలు కావడానికి అనేక కారణాలు చెప్పవచ్చు సమర్థులైన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుంది పార్టీ నాయకులు కొందరు భజన బృందాలుగా మారి కీలక నేతలను ఇప్పటికీ తప్పుదోవ పట్టిస్తున్నారు ఇది ఇప్పటికీ కొనసాగుతుంది తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బద్వేల్ నియోజకవర్గం టిడిపి కీలక నాయకులపై అసంతృప్తితో ఉన్నారు.

# వైఎస్సార్సీపి తుగ్గలి మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా అట్లా బసిరెడ్డి

తుగ్గలి:ఉదయం న్యూస్:



పత్తికొండ మాజీ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి ఆదేశాల మేరకు తుగ్గలి మండల వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల నూతన అధ్యక్షుల జాబితాను వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం గురువారం ప్రకటించింది. వైయస్సార్సీపి తుగ్గలి మండల సోషల్ మీడియా విభాగ అధ్యక్షులుగా పెండేకల్లు గ్రామానికి చెందిన అట్ల బసిరెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి సోషల్ మీడియా విభాగ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కు, పత్తికొండ మాజీ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి కు,మండల వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా పలువురు సభ్యులను అనుబంధ విభాగాల మండల అధ్యక్షులుగా పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.యూత్ వింగ్ మండల అధ్యక్షులుగా జొన్నగిరి సందీప్ రెడ్డి,మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా పగిడిరాయి బోయ సౌజన్య,రైతు విభాగం మండల అధ్యక్షులుగా ముక్కెళ్ల గొల్ల వెంకటేశ్వర్లు,బీసీ సెల్ మండల అధ్యక్షులుగా జొన్నగిరి బోయ పకీరప్ప, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా తుగ్గలి మాదిగ దేవరాజు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులుగా బాట తాండ రాము నాయక్,మైనారిటీ విభాగం మండల అధ్యక్షులుగా రాతన సయ్యద్ వలి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులుగా జొన్నగిరి మాదిగ సుంకప్ప,స్టూడెంట్ వింగ్ మండల అధ్యక్షులుగా పగిడిరాయి వై శివశంకర్ రెడ్డి,పంచాయతీరాజ్ విభాగం మండల అధ్యక్షులుగా రాంపల్లి బోయ మణీంద్ర, ఆర్.టి.ఐ వింగ్ మండల అధ్యక్షులుగా తుగ్గలి సి.దామోదర్ రెడ్డి,వాలంటీర్ల విభాగం మండల అధ్యక్షులుగా ఎద్దుల దొడ్డి షరీఫ్,చేనేత విభాగం మండల అధ్యక్షులుగా పెండేకల్ ఎం.విజయలక్ష్మి, వాణిజ్య విభాగం మండల అధ్యక్షులుగా శభాష్ పురం బి.సందీప్,వైయస్సార్ టియుసి మండల లంకాయపల్లి కే హనుమంత రెడ్డి,అంగన్వాడీ విభాగం మండల అధ్యక్షులుగా గుత్తి ఎర్రగుడి మాదిగ నాగవేణి,హ్యాండీక్యాప్డ్ విభాగం మండల అధ్యక్షులుగా జాప్లా తాండ ఆర్ లక్ష్మణ్ నాయక్,ప్రచార విభాగం మండల అధ్యక్షులుగా రాంపల్లి కె.బోయ వెంకటరాముడులను వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయం అనుబంధ సంఘాల అధ్యక్షులుగా నియమించింది. నూతనంగా ఎన్నికైన అనుబంధ విభాగాల అధ్యక్షులు పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కు,పత్తికొండ మాజీ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అవును వారంతా వైసిపికి సహకరిస్తున్నారు...!?

**టీటీడీలో కోవర్ట్ లపై ఇంటిలిజెన్స్ నివేదిక**

**34 మంది టీటీడీ ఉద్యోగులపై చర్యలకు ప్రభుత్వం సన్నద్ధత**

**ఎడిటర్**

అవును వారంతా వైసిపికి వీర విధేయులై పనిచేస్తున్నారు... సంస్థలోని రహస్య సమాచారాన్ని వైసీపీ నేతలకు ఉప్పందిస్తున్నారు. ఎటువంటి చిన్న సంఘటన జరిగినా వెంటనే దాన్ని రాజకీయం చేస్తున్న వైసిపి నేతలకు ఇతోదికంగా తమ వంతు సాయాన్ని అందిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే ఎటువంటి చిన్న అవకాశం దొరికినా దాన్ని వెంటనే రాజకీయం చేసేందుకు అవకాశం ఇస్తున్నారు. ధార్మిక సంస్థలో ఉంటూనే సంస్థ యొక్క పరువు బజారున పడ వేసేందుకు కంకణం కట్టుకున్నారు. దేవుడు సొమ్మును దుబారా చేయకుండా కాపాడాల్సిన ఘణాంక అధికారి గత ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలు బిల్లులు మంజూరు చేసి కమిషన్లకు దోహదపడ్డారు. 16 వేల కోట్ల రూపాయల టీటీడీ సొమ్మును డిపాజిట్లుగా ప్రైవేటు బ్యాంకుల నుంచి జాతీయ బ్యాంకులకు మార్పు చేసే క్రమంలో వందల కోట్ల రూపాయల కమిషన్లు కొట్టేశారు. అధికారిక బ్యాంకులే ఈ కమిషన్లు అనధికారికంగా సంబంధిత టిటిడి అధికారులకు ముట్ట చెప్పినట్లు లెక్కలు రుజువు చేస్తున్నాయి. మరో ఐఏఎస్ అధికారి అయితే ఏకంగా ఎక్కువ పని భారం పేరుతో సానుభూతి పొందుతూ అన్ని విధాలా వైసిపి నేతలకు సాయం అందిస్తున్నారు. ఎన్ని ఆరోపణలు వచ్చినా బదిలీ కాకుండా పైరవీలతో కొనసాగుతున్నారు. ఆలయంలో కీలకంగా పనిచేసే ఓ డిప్యూటీ ఈవో తన వాస్తవ విధులను పక్కనపెట్టి పైరవీలు చేసుకుంటూ ప్రోటోకాల్ దర్శనాలకు వచ్చే వారితో పరిచయాలు పెంచుకొని ఏకంగా న్యాయమూర్తులనే కాకా పట్టి పెద్ద ఎత్తున తెర వెనుక సిఫార్సులు చేస్తున్నారు. ఇంకా కొండపై మ్యూజియంలో పనిచేసే ఓ అధికారి తన వాస్తవ విధులను ఏనాడో పక్కన పెట్టేశారు. డిప్యూటీ కలెక్టర్ ర్యాంకులో ఉన్న మరో ఇద్దరు అధికారులు రిటైర్ అయి నాలుగేళ్లు అవుతున్నా ఇంకా లక్షల్లో జీతాలు పొందుతూ టిటిడిలో ఎందుకు కొరగాని తెల్ల ఏనుగుల్లా పడి మేస్తున్నారు. నేను లేకపోతే ఈ సంస్థ ఏమైపోతుందో..? అనే నిజాయితీగల నేమ్ బోర్డు తగిలించుకొని వెంకన్న సొమ్మును నిలువు దోపిడీ చేస్తున్న టీటీడీలోని గద్దలైన పెద్దల వ్యవహారం వారి పైరవీల పంచాయితీ ఇప్పుడు ప్రభుత్వం వద్దకు చేరింది. వైసీపీ నిఘానేత్రాలైన వీరి రహస్య సమాచారాన్ని ప్రభుత్వం వద్దకు చేర్చింది.. నిర్ధారించింది.. ఎవరో కాదు.. ప్రభుత్వ నిఘానేత్రాలైన ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ విభాగాలే. దాదాపు రెండు మాసాల క్రితం ధార్మిక సంస్థలైన టిటిడి పై బురద చల్లాలనే ఉద్దేశంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి గోవుల మరణాలపై విమర్శలు చేసిన సందర్భంగా మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానంలో తనకు 2000 మంది టీటీడీ ఉద్యోగులు నిఘా నేత్రాలుగా పని చేస్తున్నారని సంచలనాత్మక అంశాలను బయటపెట్టారు.

# కోర్టు ఆర్డర్లను లెక్క చేయని భూ ఆక్రమ దారులు.

నంద్యాల జిల్లా రుద్రవరం మండల కేంద్రంలో గతంలో వైసిపి ప్రభుత్వం లో ఉండి దౌర్జన్యాలకు పాల్పడుతూ కోర్ట్ ఆర్డర్ల ను సైతం లెక్కచేయకుండా నేను చెప్పిందే వినాలి అంటూ దౌర్జన్యాలకు కాలు దువ్వి రౌడీల లాగా వ్యవహరిస్తూ ఉన్న పట్టించుకునే వారే లేరు.కోర్టును ఆశ్రయించగా %×ూా% 815/2021 సంవత్సరంలో ఇంజక్షన్ ఆర్డర్ (టిల్ ఫర్ ఆర్డర్)పొంది ఆపై 22769/2024 న హైకోర్టు ఆర్డర్ ను పొందిన రుద్రవరం గ్రామానికి చెందిన కమతం రామచంద్రారెడ్డి తండ్రి తాటి రెడ్డి లను ప్రభుత్వం మారిన పాత వాసన పోలేదన్నట్టు నేటికి వారిపై దౌర్జన్యాలు దాడులు చేస్తున్నారని,వారి పిత్రార్జితమైన పొలంలో వారిపై చేసిన దాడులను ఫోటోలతో కోర్టును ఆశ్రయించగా వారిపై కోర్టు ధిక్కరణ కింద ప్రైవేట్ కేసు నమోదు చేయడం జరిగింది. అయినా కూడా వారి వ్యవహార శైలి మారలేదు. అదే పొలంలో మరల ఈరోజు బుధవారం జూన్ 2025 తేదీన ట్రాక్టర్ తో టిల్లర్ కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా పొలం యజమానుల పై అత్యాయత్నం ప్రయత్నం కూడా చేస్తున్నట్లు సమాచారం ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అక్రమదారులు కోర్ట్ ఆర్డర్లను లెక్కచేయకుండా గుండా లాగా వ్యవహరిస్తున్నారని కోర్టుకు విలువ లేదా కోర్టు ఆర్డర్ లకు విలువ లేదా అంటూ బాధితులు వాపోతున్నారు.తమ పొలాన్ని అక్రమంగా చదును చేసి పొలాన్ని దున్నుతున్నారని వెంటనే వీరి పై కఠిన చర్యలు తీసుకొని న్యాయాన్ని సంరక్షించాలని అక్రమార్కుల బారి నుండి తమ పొలాన్ని కాపాడాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# నగరపాలక సంస్థకు రూ.3.40 కోట్ల విలువైన మూడు అధునాతన వాహనాలు

**చెత్త తరలింపు కోసం రెండు కాంఫాక్టర్ వాహనాలు**

**బీటీ రహదారి గుంతలు గుంతలు పూడ్చేందుకు ఒక పార్ట్ హెూల్ రిపేర్ వాహనం.**

మంగళగిరి:






మంగళగిరి నగరపాలక సంస్థకు సుమారు రూ.3.40 కోట్ల విలువైన మూడు అధునాతన వాహనాలు సమకూరాయి. చెత్తను తరలించేందుకు బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో వినియోగిస్తున్న కాంఫాక్టర్లు రెండు మంగళగిరి నగరపాలక సంస్థకు చేరుకున్నాయి. ఒక్కో కాంఫాక్టర్ ధర రూ.1.48 కోట్లు. ట్రాక్టర్లు, ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలను ఈ కాంఫాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డు కు తరలిస్తారు. ఇప్పటి వరకూ ట్రాక్టర్లలో తరలిస్తుండగా వ్యర్థాలు మార్గం మధ్యలో రోడ్లపై పడిపోతున్న దుస్థితి. ఈ వాహనాలు వినియోగంలోకి వస్తే ఎక్కడా చెత్త బయటకు కనిపించదని అధికారులు చెబుతున్నారు. ఇక నగరపాలక సంస్థ పరిధిలో బీటీ రహదారులపై ఏర్పడే గుంతలను ఎప్పటికప్పుడు పూడ్చేందుకు రూ.1.48,73,900/- విలువైన పార్ట్ హెూల్ రిపేర్ వాహనం కూడా నగరపాలక సంస్థకు సమకూరింది. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన ఈ అధునాతన వాహనాలను త్వరలోనే నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.

# పార్లమెంట్ సభ్యులు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ

ఉదయం న్యూస్ వనపర్తి



నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవిలి SC,ST పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా SC ST%పార్లమెంటరీ కమిటీ సమావేశాలలో భాగంగా హర్యానా రాష్ట్ర పర్యటనకి వెళ్లిన సందర్భంగా నేడు హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రములో SC, ST వర్గాల అభివృద్ధి కొరకు చేస్తున్న కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు ఎంపీ మల్లు రవి గారు. అనంతరం బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ "ప్రజలే కథే నా ఆత్మ కథ" పుస్తకాన్ని ఎంపీ మల్లు రవి కి అందించారు.

# సొంతింటి కలను నెరవేర్చిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి.

ఉదయం న్యూస్ వనపర్తి



వనపర్తి నియోజకవర్గంలోని పెద్దమందడి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పెద్దమందడి మండలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేసి ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి.సొంతింటి కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ కు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి కి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటామని లబ్ధిదారులు పేర్కొన్నారులిగత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇల్లు లేక ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకుంటే వాళ్ల పార్టీ నాయకులకే ఇచ్చుకున్నారు తప్ప మాకు ఇల్లు ఇవ్వకపోగా అవమానపరిచారని లబ్ధిదారులు పేర్కొన్నారుకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రభుత్వ అధికారులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# వేసిన రెండు నెలలకి రోడ్లు గల్లంతు

**కౌతాళం ఉదయం న్యూస్:**



కౌతాళం మండలంలో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం 8 వరకు కురిసిన బరి వర్షం గాలితో కూడిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కూలిన చెట్లు , విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కౌతాళం , బాపురం , దమ్మలదిన్నె , అగసల దీన్ని , లింగాలదిన్నె , కత్రికి , నదిచాగి రహదారుల వేసిన రోడ్లు పూర్తిగా దెబ్బ తిన్నాయి. ప్యాచ్ రోడ్లు వేసిన రెండు నెలల కాకముందే దెబ్బ తినడంతో నాసిరకం పనులు చేపట్టారు అంటూ ప్రజల మండిపడుతున్నారు. నాణ్యతలేని నాసిరకం పనులు చేపట్టి కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకుంటున్నారని వాహనదారులకు రాకపోకలకు ఎంతో ఇబ్బందికరంగా మారిందని రోడ్లో అన్ని జలమై గుంతలుగా మారాయని వాపోయారు. అగసలదీన్ని గ్రామంలో నూతనంగా డ్రైనేజీ కాలువలు వేసిన మురికి నీరు ఎటుపోకుండా ఉండడంతో డ్రైనేజీ నీరు, వర్షపునీరు ఇళ్లలో చేరుతున్నాయని స్థానిక గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నాణ్యమైన మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

# సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం...

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



మండల కేంద్రమైన చాగలమర్రి లోని అంగన్వాడి కేంద్రాలలో గురువారం అంగన్వాడి టీచర్లు చిన్నపిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం వేద పండితుల సమక్షంలో వేదమంత్రాల మధ్య చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆళ్లగడ్డ ప్రాజెక్ట్ సిడిపిఓ తేజస్విని, మండల సూపర్వైజర్ సుశీల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంగన్వాడి పిలుస్తోంది అనే కార్యక్రమం ద్వారా అంగన్వాడి బడి ఈడు పిల్లలను అంగన్వాడి రికార్డులలో నమోదు చేసుకుంటున్నామన్నారు. ఇంటింటా వెళ్లి అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులను చేర్పించాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు. పూర్వ ప్రాథమిక విద్యనుంచే ఉన్నత శిఖరాలను అధిరోహించుటకు అంగన్వాడి కేంద్రాలే పునాదులు అన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కేంద్రాలలో వైద్య సేవలతో పాటు టీకాలు వేయించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల నుంచి ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని కూడా సకాలంలో పొందాలన్నారు. మాత శిశు సంరక్షణ ఐసిడిఎస్ లక్ష్యం అని వారు తెలిపారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు చంద్రకళ, హసీనా, వహీదా, ఇందుమతి, కాకి సుజాత, మై మాన్, మా బు చాన్, రహమత్, సువర్ణ, కళావతి, రెహనా, అంగన్వాడి సహాయకులు మేరీ, సుజాత, మా బు చాన్, దిల్షాద్ ,గుర్రమ్మ , అంగన్వాడి కేంద్రాల లబ్ధిదారులు, వారి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# 3 నెలల రేషన్ ఇంకా తీసుకోలేదా

**మీకో బిగ్ అలర్ట్ గుడ్ న్యూస్..!!**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం**



తెలంగాణలో మూడు నెలల రేషన్ ఒకేసారి ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొన్ని చోట్ల స్టాక్ లేకపోవడంతో సమస్యలు తలెత్తాయి. రేషన్ అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
రేషన్ పంపిణీ గడువు ముగిస్తే, ఇక రేషన్ తీసుకోలేమని కంగారు పడుతున్నారు. ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో రేషన్ పంపిణీ గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికీ జూన్ 30వ తేదీలోపు వారి కోటా పంపిణీ చేయడం జరుగుతుందనీ స్పష్టం చేశారు. 3 నెలల స్టాక్ అందుబాటులో ఉంటుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు అన్ని రేషన్ షాపులు పని చేస్తాయన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చౌక ధరల దుకాణాలు తెరిచే ఉంటాయని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో దాదాపు 48శాతం కార్డుదారులకు 3 నెలల రేషన్ సరుకులను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతి కార్డు దారునికి రేషన్ సరుకులు అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అలాగే రేషన్ బియ్యం పంపిణీ సక్రమంగా జరిగేలా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. కార్డుదారులు రేషన్ బియ్యాన్ని ఎవరికైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బియ్యం విక్రయించిన వారు పట్టుబడితే కార్డు రద్దు చేయడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.
వర్షా కాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 3 నెలల రేషన్ ను జూన్ లోనే పంపిణీ చేయాలని రాష్ట్రాలను కేంద్రం ఆదేశించిన సంగతి తెలిసిందే. కేంద్రం సూచనలతో తెలంగాణ ప్రభుత్వం మూడు నెలల రేషన్ ఒకేసారి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసింది. జూన్, జూలై, ఆగస్ట్ కోటా సన్న బియ్యాన్ని ఈ నెలలోనే పంపిణీ చేస్తోంది. బయోమెట్రిక్ ద్వారా నెలనెలకు ధ్రువీకరణ వేర్వేరుగా చేయాలని అధికారులు సూచించారు.

# పసుపుమయమైన పత్తికొండ

**ఘనంగా టిడిపి శ్రేణుల ఏడాది పాలన విజయోత్సవ ర్యాలీ.**

**పత్తికొండ:ఉదయం న్యూస్:**



కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తి కావడంతో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీను నిర్వహించారు. గురువారం రోజున నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని స్థానిక టిడిపి కార్యాలయం నుండి నాలుగు స్తంభాల సర్కిల్ వరకు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీను వారు నిర్వహించారు. ఈ ర్యాలీ సందర్భంగా పత్తికొండ మొత్తం పసుపుమయంగా మారిపోయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్,టిడిపి నాయకులు అనిల్ చౌదరి లు విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తప్పకుండా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని వారు తెలియజేశారు.వైసిపి వారు బురద చల్లే రాజకీయాలను మానుకోవాలని వారు హితవు పలికారు. పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాం బాబు ఆధ్వర్యంలో పత్తికొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడిపి కార్యకర్తలు రామకృష్ణ,తిరుమలేష్, మధు,ఆదినారాయణ,షఫీ,సూరి తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దిక్కుమాలిన స్థితికి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలకులు అధోగతి పాల్జేశారని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.
ఎట్లుండే తెలంగాణ ఎట్లయ్యిందని, మీరు చెప్పిన మార్పు ఇదేనా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీల్లో చెత్తను తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దికుమాలిన స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చావని ధ్వజమెత్తారు. పెట్రోల్ పంపుల్లో డీజిల్‌ను ఉద్దెరకు పోయడం లేదని, అప్పు పుడుతలేదని, సెక్రటరీలు ట్రాక్టర్ తాళాలను అధికారులకు అప్పగించే పరిస్థితికి తెచ్చావని విమర్శించారు. ఏడాదిన్నరగా నిధులు ఇవ్వకుంటే గ్రామ పాలన ఎలా సాధ్యమవుతుంది? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి చేతగానితనం పంచాయతీ అధికారులకు, పారిశుద్ధ్య సిబ్బందికి శాపంగా మారుతున్నదని మండిపడ్డారు. కేసీఆర్ గ్రామ పంచాయతీలను దేశం గర్వించే దిశగా తీర్చిదిద్దితే, ఇప్పుడు రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యం వల్ల పంచాయతీలు కునారిల్లుతున్నాయని విమర్శించారు. పంచాయతీల సంఖ్యను 12,941కి చేర్చి, ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ ఉన్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపారని గుర్తుచేశారు. ప్రస్తుతం నిధుల్లేక గ్రామాల్లో పారిశుద్ధ్యం కుంటు పడిందని, నెలనెలా నిధుల్లేక నిర్వహణను గాలికొదిలేయడంతో గ్రామాలు మురికి కూపాలుగా మారాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు.
బీఆర్ఎస్ పాలనలో మహర్దశ:
బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా వానాకాలం ప్రారంభంలోనే ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించేదని హరీశ్‌రావు గుర్తుచేశారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కింద పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పంచాయతీలకు నెలనెలా రూ.275 కోట్ల నిధులను పంచాయతీలకు విడుదల చేశామని, మొత్తంగా ఏటా రూ.3,330 కోట్లు ఇచ్చామని గుర్తుచేశారు. పట్టణాల పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఏటా అదనంగా రూ.1,700 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.
అంధకారంలో గ్రామాలు:
కాలిపోయిన వీధి దీపాలు మార్చడానికి నిధుల్లేక అనేక గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సొంత జేబు నుంచి డబ్బులు ఖర్చు చెయ్యలేక,
ఆ ఆర్థిక భా రాన్ని మోయలేక పంచాయతీ కార్యార్శు లు మూకుమ్మడిగా సెలవులు పెట్టే దుస్థితి దాపురించిందని పేర్కొన్నారు. ప్రతినెలా 1వ తేదీనే జీతాలు చెల్లిస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ సర్కారు ఆచరణలో మాత్రం విఫలమవుతున్నదని మండిపడ్డారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులకు రెండు నెలల జీతాలు అందక నిరసన వ్యక్తంచేస్తున్నారని పేర్కొన్నారు. నిధుల విడుదలలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నదని విమర్శించారు. పాలన గాలికొదిలేసి ముగ్గురు మంత్రులకు పోర్టు ఫోలియోలు కేటాయించేందుకు మూడురోజులుగా ఢిల్లీలో తిష్ఠవేశారని సీఎం, మంత్రులకు చురకలంటించారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ వ్యవస్థను తిరిగి గాడిన పెట్టాలని డిమాండ్ చేశారు.

# ఎన్నికల హామీలను అమలుపరచడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**హామీలను అమలు చేసి సంబరాలు చేసుకోవాలి.**

**వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



2024 సార్వత్రిక శాసనసభ,పార్లమెంటు లకు సంబంధించిన ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి పార్టీలు పూర్తిగా విఫలం చెందాయని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ అన్నారు.గురువారం జీ.ఎర్రగుడి గ్రామంలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఒక సంవత్సరం అవుతున్నా ఇంతవరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు.ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలైన 50 సంవత్సరాల దాటిన బీసీలకు పింఛన్ మంజూరు చేస్తామన్న హామీ నెరవేర్చలేదన్నారు.18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ 1500 ఇస్తానన్న హామీ నెరవేర్చలేదన్నారు. ఉచిత బస్సు హామీ నెరవేర్చలేదన్నారు. రైతులకు రూ 20 వేలు ఇస్తామన్న ఇంతవరకు ఒక్క రూపాయి రైతు ఖాతాలోకి జమ చేయలేదన్నారు.ఒక ప్రభుత్వ ఉద్యోగం కూడా నిరుద్యోగులకు ఇవ్వలేదన్నారు.రూ 3 వేలు నిరుద్యోగ భృతి కూడా ఇవ్వలేదన్నారు.విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కూడా చెల్లించలేదన్నారు.కనీసం ఒక రేషన్ కార్డు కానీ,ఒక పక్కా గృహం కానీ,ఒక కొత్త పింఛన్ గాని కూటమి ప్రభుత్వం మంజూరు చేయలేదన్నారు.ఇవేకాక ఇంకా 124 హామీలు ఇచ్చారని వాటిలో ఏ ఒక్కటి హామీ కూడా నెరవేర్చలేదన్నారు.ఎన్నికల హామీలను నెరవేర్చిన తర్వాత టిడిపి నాయకులు సంబరాలు చేసుకోవాలని,ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడంతో ప్రజలు కూటమి పార్టీలపై విసిగించుకుంటున్నారని అన్నారు.ఈ హామీలు అమలు చేసే దాకా వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతుందని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ తెలిపారు.

# కొలిమిగుండ్ల టిడిపి కార్యాలయంలో సంబరాలు...

**కొలిమిగుండ్ల, జూన్ 12, (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచన మేరకు మండల టిడిపి అధ్యక్షుడు మూలె రామేశ్వర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి ఇరువురి సంయుక్త ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా కొలిమిగుండ్ల టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తల మధ్యన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గత వైసిపి ప్రభుత్వాన్ని పారద్రోలి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారు. కొలిమిగుండ్ల మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్ని విధాలుగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాడు ఎం.వి. శివరామిరెడ్డి, అంబటి జయలక్ష్మిరెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు రమణమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, చల్లా పుల్లయ్య, టైలర్ రాముడు, రవికుమార్ ఇంకా తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం కృషి


## మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి జూన్ 12**




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష మేరకు పని చేస్తూ రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూ అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఎనలేనిదని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు అన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని రాత్రింబవళ్లు కష్టపడి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ను అభినందించాల్సిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆయన అనుచరులు అర్థరహిత విమర్శలతో ప్రజలు మరింత ఛీ కొట్టించుకునే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని జగన్ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఎస్సివి నాయుడు కోరారు. అమరావతి మహిళలను అవమానపరిస్తే రాష్ట్రంలోని మహిళలందరినీ అవమానపరిచినట్లేనని అనేది వైసిపి నాయకులు గుర్తించుకోవాలన్నారు.
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా శ్రీ కాళహస్తిలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఆనందోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ సి వి నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిడిపి జనసేన బీజేపీ ఉమ్మడిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని అక్షర క్రమంలోనే కాకుండా ఆర్థికంగాను, అభివృద్ధి పరంగాను అగ్రగామిగా తీర్చిదిద్దడం లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి అమోఘం అన్నారు. ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అమ్మ కు వందనం సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టడం హర్షనియమన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సులు పథకాన్ని అమలు చేయనున్నారని, ఈనెల 20వ తేదీన రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయనున్నారని, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడి అమరావతి రాజధాని పునర్నిర్మాణం చేస్తున్నారని మరో 10 ఏళ్లకు అమరావతి రాజధాని ఆదాయం రాష్ట్రానికి ప్రధాన ఆదాయం వనరు గా మారుతుందని చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ఏమిటో మనకు భవిష్యత్తు తరానికి అర్థమవుతుందన్నారు. ఎంతో ముందు చూపుతో 20 47 విజన్ తో ముందుకు వెళ్తున్న చంద్రబాబు నాయుడు ను అభినందించాల్సిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయకులు అర్థరహిత విమర్శలతో ప్రజల్లో మరింత చులకన అవుతున్నారనీ , ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అమరావతి మహిళలు అవమానిస్తే రాష్ట్రంలోని మహిళలను అవమానించినట్లేనని బాధ్యతయుతమైన ప్రజాప్రతినిధులుగా స్త్రీలను గౌరవిస్తూ సమాజ అభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం అందిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తు ముఖ్యమంత్రి యువ నాయకుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో అటు పార్టీ ఇటు ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం అయి
ఒక్కొక్క సంక్షేమ పథకాన్ని అమలు చేస్తూ ముందుకు పోతుందని ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించి ఇప్పుడిప్పుడే గాడిన పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క సంక్షేమ పథకాన్ని అమలు చేస్తూ ప్రజలకు మేలు చేస్తున్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు సత్రవాడ ప్రవీణ్ కుమార్, ప్రకాష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, ఈర్ల కిషోర్, భాస్కర్ నాయుడు, మాజీ ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు,హరి నాయుడు, ఢిల్లీ ప్రతాప్ సుదర్శన్ నాయుడు గోగినేని సురేష్ నాయుడు, చందు తదితరులు పాల్గొన్నారు.

# 50 నిమిషాలు18 ప్రశ్నలు? కాళేశ్వరం కమిషన్




**కేసీఆర్?ను ఏం అడిగింది.? ఆయన ఏం చెప్పారు..!**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఆ నిర్ణయాలన్నీ ఇంజనీర్లవేబ్యారేజీల లొకేషన్ల మార్పు నీటి నిల్వపై డెసిషన్స్ వాళ్లే తీసుకున్నరు. కేసీఆర్టెక్నికల్ అంశాలతో నాకు సంబంధం లేదుకాళేశ్వరం నిర్మాణంపైనే మేం నిర్ణయం తీసుకున్నం ప్రాజెక్టుకు సంబంధించి ప్రతి దానికీ కేబినెట్ ఆమోదం ఉన్నదని వెల్లడివిట్నెస్ 115 గా కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు

ఆరోగ్యం బాగోలేదని చెప్పడంతో ఇన్సైడ్ విచారణకు అనుమతి. వన్ టు వన్‌గా కొనసాగిన ఎంక్వైరీ

కాళేశ్వరంపై పీపీటీని కమిషన్‌కు అందజేసిన బీఆర్ఎస్ చీఫ్

హైదరాబాద్,కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల లొకేషన్ల మార్పు, బ్యారేజీలలో నీళ్లు నింపడం సహా ఇతర టెక్నికల్ అంశాలకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఇంజనీర్లే తీసుకున్నారని కాళేశ్వరం కమిషన్ ముందు బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ చెప్పినట్టు తెలిసింది. కాళేశ్వరం నిర్మించాలని ప్రభుత్వమే నిర్ణయం తీసుకున్నదని, దీనికి సంబంధించి ప్రతి నిర్ణయానికీ కేబినెట్ ఆమోదం ఉన్నదని, అయితే ప్రాజెక్టుకు సంబంధించిన టెక్నికల్అంశాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని, అది ఇంజనీర్ల బాధ్యత అని ఆయన పేర్కొన్నట్టు సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీళ్లు నింపాలని తాను ఎవరినీ ఆదేశించలేదని, అది పూర్తిగా సాంకేతికపరమైన అంశమైనందున ఇంజనీర్లు చూసుకుంటారని అన్నట్టు తెలిసింది.

బ్యారేజీలు, పంప్‌హౌస్‌లలో ఏ లెవెల్‌లో ఎన్ని నీళ్లుంటాయి? ఎంత స్టోర్చేయాలి? ఎన్ని ఎత్తి పోయాలనేది ఇంజనీర్లే చూసుకుంటారు. ఇందులో రాజకీయ నాయకులకు ఎలాంటి సంబంధం ఉండదు అని పేర్కొన్నట్టు సమాచారం. బుధవారం విట్నెస్115'గా కాళేశ్వరం జ్యుడీషియల్ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరయ్యారు. ఓపెన్ కోర్టులో కాకుండా.. కేసీఆర్‌ను కమిషన్చైర్మన్పీసీ ఘోష్ వన్టు వన్ విచారణ చేశారు. ఈ సందర్భంగా కమిషన్అడిగిన ప్రశ్నలకు కెసిఆర్ ఆర్సావధానంగా సమాధానం ఇచ్చినట్టు తెలిసింది. కాళేశ్వరం భారీ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాబట్టి.. దాని నిర్మాణంపై తామే నిర్ణయం తీసుకున్నామని, కానీ ప్రాజెక్టులో టెక్నికల్ అంశాలన్నింటిపైనా వందకు వందశాతం ఇంజినీర్లే నిర్ణయాలు తీసుకున్నారని ఆయన వెల్లడించినట్టు సమాచారం. విశ్వసనీయ సమాచారం ప్రకారం కమిషన్ అడిగిన ప్రశ్నలకు కేసీఆర్ సమాధానాలు ఇవీ.

కమిషన్: బ్యారేజీల లొకేషన్ల మార్పు నిర్ణయం ఎవరిది?

కేసీఆర్: బ్యారేజీల లొకేషన్ల మార్పు పూర్తిగా టెక్నికల్ అంశం. అది కూడా ఇంజనీర్లే చూసుకుంటారు. టెక్నికల్ రిపోర్టులు, వ్యాప్కోస్ నివేదిక ఆధారంగా బ్యారేజీల స్థలాలు మార్చారు. ఇలాంటి విషయాల్లో రాజకీయ నిర్ణయాలేవీ ఉండవు.

కమిషన్: కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఎందుకు ఏర్పాటుచేయాల్సి వచ్చింది?

కేసీఆర్: కొత్తగా ఏర్పడిన తెలంగాణలో నీళ్ల కోసం కొత్త ప్రాజెక్టులు కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. వాటికి నిధుల కొరత ఉండడంతో రుణ సమీకరణ కోసం కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆదాయం సమకూరేదాకా.. రుణాల చెల్లింపులకు సంబంధించి ప్రభుత్వం బాధ్యత తీసుకున్నది. వాస్తవానికి రుణాలు ఇచ్చిన సంస్థలు కూడా ప్రభుత్వ పూచీకత్తు కోసం అడిగాయి. అందువల్లే ఆ రుణాలకు ప్రభుత్వం గ్యారంటీలు ఇచ్చింది.

కమిషన్: కాళేశ్వరం ప్రాజెక్టు, ఆ ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణానికి కేబినెట్ఆమోదం ఉందా?

కేసీఆర్: కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రతి విషయానికీ కేబినెట్ ఆమోదం ఉంది. ప్రతి అంశాన్నీ కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలిపాం.

కమిషన్: 2017 డిసెంబర్9న ప్రాజెక్టుపై రివ్యూ మీటింగ్జరిగింది కదా.. ఆ మీటింగ్మినిట్స్ఉన్నాయా?

కేసీఆర్: మీటింగ్మినిట్స్‌లో అన్ని అంశాలు ఉన్నాయి. అందులో పేర్కొన్నవన్నీ నిజమే. బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియకు సంబంధించిన అంశాలన్నింటినీ సంబంధిత శాఖ అధికారులే చూసుకున్నారు. ప్రాజెక్ట్ డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ అయిపోయాక, ఆపరేషన్ అండ్మెయింటెనెన్స్ ఓఅండ్ ఎం, కోసం 2020 డిసెంబర్28న జీవో 45ను జారీ చేశాం. అందుకు రూ.280 కోట్లు విడుదల చేశాం. బ్యారేజీల నిర్మాణం తర్వాత ఓఅండ్ ఎంను పక్కాగా చేశాం. బ్యారేజీ వద్ద ఈఈ స్థాయి అధికారిని నియమించాం.

కమిషన్: కాళేశ్వరానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు ఉన్నాయా? ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చాల్సి వచ్చింది?

కేసీఆర్: కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు ఉన్నాయి. ప్రాజెక్టు కోసం 11 క్లియరెన్సులను కేంద్రం నుంచి తీసుకున్నాం. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని సెంట్రల్ వాటర్కమిషన్ చెప్పింది. దీంతో వ్యాప్కోస్, సీడబ్ల్యూసీ సూచనల మేరకే నీటి సోర్సును మేడిగడ్డకు మార్చాం. బ్యారేజీని షిఫ్ట్ చేయడానికి ముందు మూడు బ్యారేజీల స్థలాల్లో ఆకాశం నుంచి హెలికాప్టర్ ద్వారా లైడార్సర్వే చేశాం. అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం ప్రధానికి నేనే స్వయంగా లేఖ రాశాను. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీని నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ససేమిరా అంది. 148 మీటర్లకే ఒప్పుకుంటామని స్పష్టం చేసింది. దాంతో పాటు మహారాష్ట్రవైపు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం కూడా ఉండడంతో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ ముందుకు సాగలేదు. ఇక, తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు ఓపెన్కెనాల్నిర్మాణానికి సంబంధించి, అక్కడ బొగ్గు బ్లాకులు ఉండడంతో సాధ్యపడలేదు. దీంతోపాటు సీడబ్ల్యూసీ సర్వేల మేరకు మేడిగడ్డ వద్ద 282.3 టీఎంసీల నీటి లభ్యత ఉన్నట్టు తేలింది. ఆ నీటి నుంచి 230 టీఎంసీల నీటిని ఎత్తిపోసుకునేందుకు అవకాశం ఉంటుందని మా ప్రభుత్వం భావించి మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నది.

50 నిమిషాలు,18 ప్రశ్నలు

కోర్టు హాల్‌లో కేవలం ఐదుగురు మాత్రమే ఉన్నారు. కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్, కేసీఆర్, కమిషన్సెక్రటరీ, ఇద్దరు నోడల్అధికారులు మాత్రమే విచారణ సందర్భంగా హాల్‌లో ఉన్నారు. 11:58 గంటలకు కేసీఆర్ విచారణ హాల్‌లోకి వెళ్లారు. అనంతరం కమిషన్ చైర్మన్మధ్యాహ్నం 12:02 గంటలకు హాల్‌లోకి వెళ్లి విచారణ ప్రారంభించారు. దేవుడి మీద ప్రమాణంతో ప్రారంభమైన కేసీఆర్ విచారణ.. 12:52 గంటల వరకు సాగింది. మొత్తంగా 50 నిమిషాల పాటు సాగిన విచారణలో కేసీఆర్‌కు కమిషన్18 ప్రశ్నలు సంధించినట్టు తెలిసింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను సమర్పించారని సమాచారం. దాంతో పాటు ప్రాజెక్టు పీపీటీనీ కమిషన్‌కు ఆయన అందించారు. ఇటీవల తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన పీపీటీలో కొన్ని మార్పులను చేసి కమిషన్‌కు కేసీఆర్ అందజేసినట్టు సమాచారం.

భవన్ముందు బీఆర్ఎస్ క్యాడర్ హల్‌చల్..

కేసీఆర్‌ను బుధవారం ఉదయం ఫామ్‌హౌస్‌లో హరీశ్రావు, కేటీఆర్, కవిత సహా మాజీ మంత్రులు, పలువురు నేతలు కలిశారు. అక్కడి నుంచి అందరూ కమిషన్ విచారణకు బయల్దేరారు. అయితే ఒక్క కవిత మినహా మిగతా నేతలంతా బీఆర్కే భవన్‌కు వచ్చారు. బీఆర్ఎస్ పెద్దల పిలుపు మేరకు భారీ సంఖ్యలో నేతలు, కార్యకర్తలు బీఆర్కే భవన్‌కు చేరుకున్నారు. కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు తరలి రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. కాగా, కేసీఆర్ విచారణ నేపథ్యంలో బీఆర్కే భవన్ చుట్టుపక్కల భారీ పోలీస్బందోబస్తు ఏర్పాటు చేశారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు బీఆర్కే భవన్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించగా తోపులాట పరిస్థితి ఏర్పడింది. ఇక కేసీఆర్‌తో పాటు కేవలం 9 మందినే లోపలికి పోలీసులు అనుమతించారు. మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు హరీశ్రావు, ప్రశాంత్రెడ్డి, పద్మారావు గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, జోగినపల్లి సంతోష్కుమార్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మహమూద్అలీని మాత్రమే లోపలికి పంపించారు. వాస్తవానికి తొలుత పల్లా రాజేశ్వర్రెడ్డి పేరు లిస్టులో ఉండగా.. ఆయన బుధవారం ఉదయం కిందపడడంతో కాలికి గాయమై ఆసుపత్రిలో చేరారు. ఈ నేపథ్యంలోనే ఆయన స్థానంలో సంతోష్‌ను లోపలికి పంపించారు.వన్ టు వన్ విచారణ:కేసీఆర్ విచారణ మొత్తం వన్టు వన్ సాగింది. ముందు ఓపెన్ కోర్టులోనే విచారించాలని కమిషన్ అనుకున్నప్పటికీ.. తన ఆరోగ్యం బాగాలేదని కమిషన్‌కు కేసీఆర్ చెప్పినట్టు తెలిసింది. అంతమంది ముందు ఓపెన్కోర్టులో విచారణ చేస్తే ఇబ్బంది అవుతుందని, వన్టు వన్ చేయాలని కోరినట్టు సమాచారం. దీంతో అప్పటిదాకా కోర్టు హాల్‌లో ఓపెన్ కోర్టు కోసం వేచి చూస్తున్న జర్నలిస్టులు, అధికారులను.. కమిషన్ వర్గాలు బయటకు పంపించాయి. ఓపెన్ కోర్టు ఉండదని, ఇన్సైడ్ విచారణ అని కమిషన్అధికారులు చివరి నిమిషంలో సమాచారం ఇచ్చారు. కాగా, చట్టంలోని నిబంధనల ఆధారంగా కేసీఆర్‌కు కమిషన్ముఖాముఖి వెసులుబాటును కల్పించినట్టు కమిషన్ వర్గాలు వెల్లడించాయి.




## కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజనీర్ కు కళ్లు చెదిరే ఆస్తులు..?

**పదవిని అడ్డం పెట్టుకుని వందల కోట్లు కూడబెట్టిన నూనె శ్రీధర్.?**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

విల్లాలు, ప్లాట్లు, వాణిజ్య భవనాలతో పాటు 16 ఎకరాల వ్యవసాయ భూమిఏసీబీ సోదాల్లో భారీగా అక్రమాస్తులు, అరెస్టు చేసిన అధికారులుకాళేశ్వరం ప్రాజెక్టు పనులను పర్యవేక్షించిన అధికారి, నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ కళ్లు చెదిరే ఆస్తులు కూడబెట్టారు. ఆయన ఇళ్లు, కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ ఏసీబీ, అధికారులు నిర్వహించిన సోదాల్లో భారీగా అక్రమాస్తులు బయటపడ్డాయి. శ్రీధర్ నివాసంతో పాటు ఆయన బంధువుల ఇళ్లలో ఏకకాలంలో జరిపిన తనిఖీల్లో వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించినట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి.

హైదరాబాద్ లోని తెల్లాపూర్‌లో ఒక విల్లా, షేక్‌పేటలో ఫ్లాట్, అమీర్‌పేటలో వాణిజ్య భవనంతో పాటు కరీంనగర్‌లో మూడు ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ నగరాల్లో 3 ఇండిపెండెంట్ ఇళ్లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, వివిధ ప్రాంతాల్లో మరో 19 ఓపెన్ ప్లాట్లు శ్రీధర్ పేరు మీద ఉన్నట్లు తేలింది. వీటితో పాటు రెండు కార్లు, పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, బ్యాంకు ఖాతాల్లో భారీగా నగదు నిల్వలు కూడా ఏసీబీ అధికారులు కనుగొన్నారు. ఈ ఆస్తుల బహిరంగ మార్కెట్ విలువ వందల కోట్లలో ఉంటుందని ఏసీబీ ప్రాథమికంగా అంచనా వేస్తోంది.నూనె శ్రీధర్ ప్రస్తుతం ఎస్ఆర్ఎస్పీ డివిజన్-8లో ఈఈగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టులో 6, 7, 8 ప్యాకేజీల పనులను ఆయన పర్యవేక్షించారు. అంతేకాకుండా, ప్రస్తుతం ఇరిగేషన్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. తన పదవిని అడ్డం పెట్టుకుని శ్రీధర్ భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ అధికారులు నిర్ధారించారు. ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. మరికొన్ని ప్రాంతాల్లో కూడా సోదాలు కొనసాగించాల్సి ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ ఘటన నీటిపారుదల శాఖలో కలకలం రేపింది.



## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

విద్యార్థులకు పుస్తకాలు యూనిఫాం పంపిణీ అన్ని సౌకర్యాలతో ఇంటికి సమీపంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు.

కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పున:ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో వినూత్న రీతిలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. డెడ్ ఎడ్, ఒలంపియాడ్, కంప్యూటర్ వంటి విభిన్న రంగాల్లో, క్రీడా పోటీల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా ఇస్తూ పైసా ఖర్చు లేకుండా చదువుకునే వెసులుబాటు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటిని సందర్శిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.పద్మ పాల్గొన్నారు.

# టిడిపి హయాంలోనే పల్లెలకు మహర్దశ

**రాయచోటి , జూన్ 12: (ఉదయం ప్రతినిధి)**



తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే పల్లెలకు పట్టణాలకు మహర్దశ కలిగిందని తెలుగుదేశం నాయకురాలు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ పేర్కొన్నారు. గురువారం రాయచోటి నియోజకవర్గంలోని చిన్నమండ మండలంలో పలు అభివృద్ధి పనులకు పనులను ప్రారంభించారు. తొగటపల్లెలో సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు .ఈ సందర్భంగా హరితమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివృద్ధి సంక్షేమం రెండు సమపాళ్లల్లో సాగుతాయని వివరించారు. గ్రామాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాలలో ఎక్కడ తాగునీటి ఎద్దడి లేకుండా మంత్రి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారుచిన్నమండెం మండలం పడమట కోన గ్రామం తొగటపల్లిలో సిసి రోడ్డును మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి హరితమ్మ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్థానిక కాంట్రాక్టర్ పెద్దిరెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా హరితమ్మ మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు కీలకమైపోతున్నాయి. ప్రభుత్వం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తాం," అని ఆమె తెలిపారు.కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు హరితమ్మ గారికి కృతజ్ఞతలు తెలిపారు.చిన్నమండెం మండలంలో ప్రజల ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ప్రత్యక్షంగా స్పందించిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి హరితమ్మ మండలంలో పర్యటించి స్థానికులతో ముఖాముఖి చర్చలు నిర్వహించారు.ప్రజలు వివరించిన సమస్యలు, అభ్యర్థనలు పై సమగ్ర అవగాహన కలిగి తక్షణమే స్పందించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలనీ, బాధ్యతతో పనిచేయాలనీ హరితమ్మ గారు మండలాధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

"ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తోంది. ప్రతి చిన్న సమస్యకూ పరిష్కారం చూపే విధంగా అధికార యంత్రాంగం స్పందించాలి, అని తెలిపారు.


ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.చిన్నమండెం మండలంలోని బలిజపల్లెలో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీమతి హరితమ్మ గారు ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రాజెక్టు కాంట్రాక్టర్ రెడ్డయ్య గారి ఆధ్వర్యంలో నాణ్యతతో, సమయపాలనతో పూర్తికావడం విశేషం. ఈ రహదారి ద్వారా స్థానికుల రాకపోకలకు సౌలభ్యం కలుగుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హరితమ్మ గారు మాట్లాడుతూ.. ప్రతి పల్లె అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి. ప్రభుత్వం తరపున మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.చిన్నమండెం మండలంలోని షెకేల్ బంగ్లా వద్ద 16 లక్షల రూపాయల నిర్మాణ వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీమతి హరితమ్మ గారు ఘనంగా ప్రారంభించారు.ఈ నిర్మాణం కాంట్రాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నాణ్యతతో, వేగంగా పూర్తికావడం విశేషం. ఈ రహదారి ద్వారా స్థానికులకు రాకపోకలలో ఏర్పడే ఇబ్బందులు తగ్గుతాయని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు, అధికారులుతోపాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి యువ నాయకులు మౌర్యరెడ్డి బుధవారం సుండుపల్లె మండలం,

కుప్పగుట్ట పల్లె ఆంజనేయ స్వామి తిరుణాల డీలర్ రాజా ఆహ్వాన మేరకు ఏర్పాటు చేసిన చాందిని బండిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుండుపల్లె మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బాణాసంచా డప్పు వాయిద్యాల మధ్య టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.బోనమాల్ల గ్రామంలోని కంకిటివాండ్లపల్లి లో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయానికి గ్రామ ప్రజల తోడ్పాటుతో గ్రామ పర్యటనలో భాగంగా స్వామి వారి ఆలయానికి 20,000? రూపాయలు గుడి అభివృద్ధి కొరకు ఆలయ కమిటీ సభ్యులకు తన వొంతూ సహాయముగా అందజేశారుఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.చిన్నమండెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రి అందిస్తూ స్కూల్ కిట్లు పంపిణీ చేశారు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు, టిడిపి యువ నాయకుడు నిచ్చల్ నాగిరెడ్డిఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుబుక్స్, పెన్సిల్ బాక్సులు, వాటర్ బాటిల్స్ వంటి ఉపకరణాలు అందజేశారు. విద్యార్థుల అభ్యాసంలో ఉత్తమ మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని, గ్రామీణ విద్యకు తోడ్పాటుగా ఇటువంటి సేవా కార్యక్రమాలు ముమ్మరం చేస్తామని నిచ్చల్ నాగిరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు,

## ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్డెక్కితే సీజ్ చేస్తాం:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



పరిమితికి మించి విద్యార్థులను తరలించ కూడదు

మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ శంకర్ నారాయణ

పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్నామని మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ నారాయణ తెలిపారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్కూల్స్ బస్సులను తనిఖీ చేసి వాహనాల యొక్క పూర్తి డాక్యుమెంట్ను పరిశీలించడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడిపితే శాఖ పరంగా చర్యలు తప్పవన్నారు. పరిమితికి మించి వాహనాల్లో విద్యార్థులను తరలించకూడదన్నారు. నిరంతరం స్కూల్ బస్సుల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బస్సుల కండీషన్, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేస్తామన్నారు. పాఠశాలల యాజమాన్యాలు సైతం రోడ్డు నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్ట వచ్చాన్నారు. ఒక్క రోజుతోనే కాకుండా నిరంతరం వాహనాల తనిఖీలు కొనసాగుతాయన్నారు.





# ఆకట్టుకున్న వాటర్ క్రాఫ్ట్ ఫ్లోటింగ్ యోగా



## కృష్ణా తీరంలో ఉత్సాహంగా సాగిన ప్రదర్శనలు

## వాటర్ క్రాఫ్టులపై వేయిమంది యోగాసనాలు

## కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి కేశినేని చిన్ని

విజయవాడ: తొలి జాము నుంచి చిరు జల్లులు సవ్వడి చేస్తూ కృష్ణా తీరం ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. నగరంలోని బెరం పార్కు వద్ద కృష్ణమ్మ తీరం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేతృత్వంలో నిర్వహించిన వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్‌లో పాల్గొనేందుకు యోగా ప్రియులు విశేషంగా తరలిరావడంతో పులకించింది. బుధవారం ఉదయాన్నే బెరం పార్కుకు చేరుకున్న పార్లమెంటు- సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్రలకు యోగా ప్రియులు హర్షధ్వానాలతో స్వాగతంపలికారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన యోగా ఔత్సాహికులు పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు- వంటి 201 వాటర్ క్రాఫ్టులపై వెయ్యిమంది, నదీ తీర ప్రాంతంలో ఏర్పాటు-చేసిన పచ్చని తివాచీలపై మరో వెయ్యి మంది యోగాసనాలు ఆచరించడంతో కృష్ణమ్మ ఒడి పులకించింది. ప్రపంచ రికార్డు సాధించాలన్న జిల్లా యంత్రాంగం ఆశయం నెరవేరింది. యోగాసనాలను ఆద్యంతం నిశితంగా పరిశీలించిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్.. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య రికార్డు సాధించినట్లు- ప్రకటించారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల అత్యధిక బోట్లపై యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్‌టీ-ఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంలకు సర్టిఫికెట్ అందించారు. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వం, ఆయన బృందం అపూర్వ కృషికి ఫలితం ప్రపంచ రికార్డు అని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమష్టి కృషి, నిబద్ధత ఫలితంగా పవిత్ర కృష్ణా నదీ తీరం సరికొత్త ప్రపంచ రికార్డుకు వేదికయిందన్నారు. ఇన్నోవేషన్, హెల్త్, ఫిట్‌నెస్‌తో పాటు- పర్యావరణ పరిరక్షణపట్ల జిల్లా అధికార యంత్రాంగం, ప్రజల చిత్తశుద్ధికి ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐక్యత, శ్రేయస్సు, సంస్కృతీ సంప్రదాయాల పట్ల నిబద్ధతను చాటిచెప్పేలా ఈ రికార్డుతో విజయవాడ ప్రజలు ప్రపంచానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారని.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు- షరీఫ్ హానిఫ్ తెలిపారు. విజయవాడ నగర ప్రజలు ఎంతో చైతన్యవంతులని.. అందరికీ ఆదర్శంగా నిలవాలనే తపన వారిలో కనిపిస్తుందని.. ఆ నిబద్ధత ఫలితమే నేటి ప్రపంచ రికార్డు అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ, ప్రజల సమష్టి కృషితో రికార్డు సొంతమైందని.. బెరం పార్కు, పున్నమి ఘాట్ వద్ద నదీతీరం గతంలోనూ వివిధ ప్రపంచ రికార్డులకు వేదికగా నిలిచిందని.. గౌరవ ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా 5000 డ్రోన్లతో మెగా డ్రోన్ షోతో ప్రపంచ రికార్డులు సాధించినట్లు- తెలిపారు. ఇదేవిధంగా గౌరవ ప్రధాని సమక్షంలో ఈ నెల 21న విశాఖలోనూ అయిదు లక్షల మందితో యోగాసనాలు ఆచరించి ప్రపంచ రికార్డు సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. యోగా ప్రతిఒక్కరి జీవితాల్లో భాగం కావాలని ఎంపీ శివనాథ్ పిలుపునిచ్చారు. ఆహ్లాదకర వాతావరణంలో ఎన్‌టీ-ఆర్ జిల్లా యంత్రాంగం ఏర్పాటు- చేసిన మెగా యోగా ఈవెంట్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని.. యోగాంధ్ర-2025లో ప్రపంచ రికార్డు సాధించినందుకు ఆనందంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా దాదాపు రెండు కోట్ల మంది యోగాలో పాల్గొంటు-న్నారన్నారు. యోగాచరణను ఒక్క రోజుకే పరిమితం చేయకుండా జీవితాంతం యోగాను అనుసరించడం వల్ల ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటామన్నారు.

ఆంధ్రాను యోగాంధ్రగా మార్చడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అజయ్ జైన్ పిలుపునిచ్చారు. యోగాంధ్రలో భాగంగా ఎన్‌టీ-ఆర్ జిల్లా వివిధ వర్గాల ప్రజలకు యోగాపై అవగాహన కల్పించి, చైతన్యవంతులు చేయడంలో ఎన్‌టీ-ఆర్ జిల్లా ముందుంటోందని, ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకుంటోందని జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా అన్నారు. వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా థీమ్‌ను ఎంపిక చేసుకొని కృష్ణా తీరంలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమం ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వపడుతున్నట్లు-, ఇందుకు కారణమైన జిల్లా యంత్రాంగాన్ని, పాల్గొన్న ఔత్సాహికులకు అభినందనలు తెలుపుతు న్నట్లు పేర్కొన్నారు. మే 21 నుంచి నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణలో ముందున్న ఎన్‌టీఆర్ జిల్లా ఇప్పుడు సాధించిన ప్రపంచ రికార్డు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో నిత్యం వివిధ వర్గాల ప్రజలతో యోగాసనాల అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యోగాసనాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని.. టీ-మ్ ఎన్‌టీ-ఆర్ స్ఫూర్తితో ప్రపంచ రికార్డు సాధించడం సంతోషాన్నిచ్చిందని, ఈ ప్రపంచ రికార్డు జిల్లా అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు, ప్రజలు ప్రతిఒక్కరికీ దక్కినట్లు- తాను భావిస్తున్నాన్నారు. ఇదే స్ఫూర్తితో యోగాచరణలో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తామన్నారు.

రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్నా ఔత్సాహి కులు పెద్దఎత్తున తరలిరావడం ఆనందం కలిగిస్తోందన్నారు. కృష్ణమ్మ ఒడిలో దుర్గమ్మ పాదాల చెంత భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన యోగాసనాలకు పట్టం కట్టడం జీవితంలో మరచిపోలేని సంఘటనగా భావిస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అమరావతి బోటింగ్ క్లబ్, ఏపీటీడీసీ, అమరావతి యోగా అండ్ ఏరోబిక్ అసోసియేషన్, ఈషా ఫౌండేషన్, టూరిజం తదితర విభాగాలు ఏర్పాట్లను సమన్వయపరి చాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియదర్శిని, జిల్లా అధికారులు డా. ఎం.సుహాసిని, ఎ.శిల్ప, జి.జ్యోతి, డా. జె.సుమన్, పి.లావణ్య కుమారి, ఏఎన్‌వీ నాంచారరావు, ఎ.రాము, వి.పెద్దిబాబు, తహసీల్దార్లు ఇంతియాజ్ పాషా, రోహిణి దేవి, సుగుణ కుమారి, సూర్యారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

> నేల సారం కోసం పంటల మార్పిడి అలవర్చుకోవాలి
>
> వ్యవసాయంతో పాటు పశుపోషకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి
>
> జూపూడి ఏరువాకలో కలెక్టర్ లక్ష్మీశ సూచనలు

**విజయవాడ:** వ్యవసాయ ప్రధానమైన ఎన్ టి ఆర్ జిల్లాలో ఏరువాక పౌర్ణమి పండుగను బుధవారం జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశా ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సౌభాగ్యానికి, ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు. అలాంటి రైతు కష్టమే మన కడుపులు నింపుతోంది. రైతులు ఎప్పటి కప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ, పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా నేల తల్లియొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని పదిల పరచుకుంటూ, భూసార పరీక్షానుసారం అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకుంటూ మరియు పురుగు మందులు వాడకంలో విచక్షణ పాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ , ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొందటంతో పాటు- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని సూచించారు. అదే విధంగా వైవిధ్యమైన పంటలతో పాటు-, కూరగాయలు మరియు పండ్లకు ప్రాముఖ్యత ఇచ్చిన-ల్గ÷టెతే వ్యవసాయం మరింత లాభసాటిగా ఉంటుంది అని తెలియజేశారు. వ్యవసాయంతో పాటు పశు పోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ప్రధాన పంట వేసుకొనే ముందు నేలలో నవ ధాన్యాలు లేదా వైవిధ్యమైన అంతకన్నా ఎక్కువ రకాలు చల్లుకొంటే నేల ఆరోగ్యంతో పాటు- రైతుకు కొంత లాభసాటిగా ఉంటు-ందని సూచించారు. వ్యవసాయకూలీల కొరతను ఎదుర్కొంటు-న్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో డ్రోన్ల యొక్క అవసరాన్ని మరియు ఉపయోగాలను సవివరంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మైసమ్మతల్లి ఆగ్రోఫామ్ , జక్కంపూడి మరియు అమరావతి కిసాన్ డ్రోన్ గ్రూపు, రాయనపాడు సభ్యులకు కలెక్టరు గారి చేతుల మీదుగా 80??? రాయితీపై డ్రోన్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి. యమ్. ఎఫ్ విజయకుమారి, జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజనుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు. శ్రీ రామినేని రాజా, మండల పార్టీ ప్రెసిడెంట్ ,కాకి దేవమాత, జూపూడి గ్రామ సర్పంచ్ మరియు తదితర ప్రజాపతినిధులు పాల్గొన్నారు. పి. యమ్. సుబానీ, డిస్ట్రిక్ట్ మైక్రో ఇరిగేషన్ ఆఫీసరు, ఎమ్. శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మైలవరం, బొడ్డపాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, విజయవాడ, డి. శైలజ, మండల వ్యవసాయ అధికారి , ఇబ్రహీంపట్నం మరియు ఇతర వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# జగన్ పర్యటనపై మహిళల నిరసన

## మహిళలపై చెప్పులు ,రాళ్లు విసిరిన వైకాపా కార్యకర్తలు







ఒంగోలు: ప్రకాశం జిల్లా పొదిలిలో మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా మహిళలు నిరసనకు దిగారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు జగన్ కార్యక్రమాన్ని అడ్డుకునే యత్నం చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కొంతమంది మహిళలతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. పోలీసులు రంగప్రవేశం చేసి వైకాపా కార్యకర్తలను చెదరగొట్టారు. పొదిలిలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించేందుకు జగన్ వస్తుండటంతో రథం రోడ్డులోని పీఎస్ఆర్ కాలనీ సమీపంలో నల్లబెలూన్లు, ప్లకార్డులతో మహిళలు ఆందోళన చేపట్టారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానల్‌లో, వైకాపా నేతలు చేసిన అసభ్య వ్యాఖ్యలను జగన్ ఖండించకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణ చెప్పాకే ఆయన పొదిలిలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. 'షేమ్..షేమ్ జగన్', 'భారతిరెడ్డి మౌనం వీడాలి' తదితర నినాదాలు చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లదాడి చేశారు.

# కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

> ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
>
> కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
>
> ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి

ములుగు: గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# రాజగోపాల్ రెడ్డి అభిమానుల ఆందోళన

**మంత్రి పదవి రాకపోవడంపై నిరసనలు**

**పదవులకన్నా ప్రజలే ముఖ్యమన్న రాజగోపాల్**



నల్గొండ: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో ఆయన అభిమానులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. కావాలనే పదవి రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో చండూరులో ఇద్దరు యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే.. తాము వాటర్ ట్యాంక్‌పై నుంచి దూకేస్తామంటూ వారు బెదిరించారు. దీంతో స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని.. వారిని కిందకు దింపేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు తనకు మంత్రి పదవి రాకపోవడంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. కొత్తగా మంత్రి పదవులు పొందిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఆయన ఏమన్నారంటే.. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం కోరుకుంటున్నాను. నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. ఈ రోజు నేను మంత్రిగా లేక పోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పని చేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నానన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను ఇటీ–వల పునర్వ్యవస్థీకరించారు. ఈ నేపథ్యంలో ముగ్గురు కొత్త వారికి ఆ కేబినెట్‌లో చోటు కల్పించారు. అయితే ఈ కేబినెట్‌లో తమకు చోటు దక్కుతోందంటూ పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు ఆశించారు. కానీ వారికి చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో వారంతా తీవ్ర నిరాశ చెందారు. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు– మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు.. సదరు ఆశావాహుల ఇళ్లకు వెళ్లి బుజ్జగించిన సంగతి తెలిసిందే. ఇక ఈ జాబితాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఉన్నారు. ఆయన కూడా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆయన్ని సైతం పార్టీ పెద్దలు బుజ్జగించినట్లు– సమాచారం. అదీకాక రేవంత్ రెడ్డి కేబినెట్‌లో పలువురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఈ నేపథ్యంలో సామాజిక వర్గాల సమీకరణాల దృష్ట్యా వివిధ వర్గాల వారికి ఈ కేబినెట్‌లో చోటు– కల్పించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. అందులోభాగంగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురికి కేబినెట్‌లో చోటు– కల్పించింది. ఇంకోవైపు రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మరో మూడు మంత్రి పదవులను భర్తీ చేయాల్సి ఉంది.



# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

**వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం**

**త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు**

**వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు**

**ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత**

**50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్**

**ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ**

**కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్**

హైదరాబాద్: క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు– కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు– వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్లుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు–, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ ఆనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంత రం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

# కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

**తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను**

**తెలంగాణకు ప్రథమ శతృవు కెసిఆర్ కుటుంబమే**

**తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి**


**హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు**

**మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**



న్యూఢిల్లీ: తాను ఉన్నంత వరకు కాంగ్రెస్ లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు– తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు.

కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిప డ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమా నికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నార న్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



# ప్రాధాన్యం తగ్గుతున్న గ్రంధాలయాలు

విజయవాడ: రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా అంతా సెల్‌ఫోన్‌పైనే ఆధారపడుతున్నారు. గూగుల్ ఓపెన్ చేసి చూస్తున్నారు. దీంతో గ్రంథాలయాలను పట్టించుకునే వారు కరువయ్యారు. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. గ్రంథాల పఠనంతోనే మేధస్సు సెరుగుతందని అంటున్నారు. విదేశాల్లో గ్రంధాలయాలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్నిరకాలుగా వాటిని తీర్చి దిద్దుతారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా చిన్న,చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు.అంతెందుకు స్కూళ్ల లో కూడా గ్రంధాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆయా శాస్త్రాల అధ్యయనంపై నేటి యువత మొగ్గుచూపటం లేదు.తద్వారా సమాజంతో బంధానికి దూరమవుతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదు వేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమి స్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత'గా పేరు పొందారు. గ్రంథాలయోద్యమం ఎపిలో బాగానే జరిగింది. అనేక ఉద్యమాలకు ఇక్కడ పునాది పడింది.

# స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూపు

కరీంనగర్: స్థానిక ఎన్నికల కోసం బిఆర్ఎస్ క్యాడర్ ఎదురు చూస్తోంది. ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తున్నారు. ఇష్టపికైతే పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నా, స్థానిక ఎన్నికల్లో మా÷–రం ప్రభావం చూపుతామని స్థానిక నేతలు ధీమాగా ఉన్నారు. ఉత్తర తెలంగాణ ఎప్పుడూ బిఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేది. మెదక్ ఇక చెప్పాల్సిన పనిలేదు. అయితే బిఆర్ఎస్ స్వయంకృతం కారణంగా ఆ పార్టీ ఎక్కడా ఉనికి లేకుండా పోతోంది. గత పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తరవాత ఇప్పుడుమరింత ప్రాభవాన్ని కోల్పోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టక పోవడంతో పార్టీ కేడర్‌లో నిస్తేజం ఆవరించింది. ప్రజాందోళనల మాట ఎలా ఉన్నా కనీస కార్యక్రమాలు కూడా సాగడం లేదు. మరో మూడున్నరేళ్ల వరకు దానికి భవిష్యత్ లేనట్లుగానే భావించాలి. కరీంనగర్ మేయర్, జగిత్యాల ఎమ్మెల్యే ఇలా ఒక్కొక్కరుగా బిఆర్ఎస్‌ను వీడారు. నిజానికి కరీంనగర్ బీఆర్ఎస్‌కి కంచుకోట. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికలో సత్తా చాటింది. అంతే కాకుండా కరీంనగర్‌ని, బీఆర్ఎస్‌ను విడదీయలేని పరిస్థితి. ఇక్కడ నెగ్గితే తెలంగాణ అంతా పాజిటివ్ ఫలితాలు వస్తాయనే సెంటిమెట్ ఉండేది. 2019 ఎన్నికల నుంచి

బీఆర్ఎస్ కంచుకోటకి బీటలు వారుతున్నాయి. పార్లమెంటు ఎన్నికలలో కనీసం పోటీ కూడా ఇవ్వకుండా మూడవ స్థానానికే పరిమితం కావడం గమనార్హం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గులాబీ పార్టీ అనుకూల ఫలితాలు సాధించింది. తెలంగాణ ఉద్యమ సమయంలొ జరిగిన ఉప ఎన్నికలలో గులాబిజెండా రెపరెపలాడింది. తెలంగాణ ఆవిర్భావం తరువాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో క్లీన్‌స్వీప్ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలలో తొంభై ఐదు శాతానికి పైగా ఫలితాలు సాధించింది. ఈజిల్లాలొ బీఆర్ఎస్‌కు ఇక తిరుగులేదన్న సమయంలో 2019 ఎన్నికలలో బిఅర్ఎస్ కి మొదటిషాక్ తగిలింది. తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికలలో అనుకూలమైనా ఫలితాలు సాధించలేక పోయింది. కనీసం ఎంపి ఎన్నికలలొ గట్టి పోటి ఇస్తామని నేతలు భావించారు, ఈ ఎన్నికలతొ పార్టీ బలోపేతం అవుతుందని అంచనాలు

వేసుకున్నారు. పోటి మాట ఏమో గాని మూడవస్థానానికే పరిమితమై బిఅర్ఎస్ శ్రేణులను తీవ్ర నిరాశకి గురి చేసింది. రాష్ట్రంలో ఒకటో రెండో సీట్లు బిఅర్ఎస్ గెలిస్తే అది కరీంనగర్‌లోనే గెలుస్తుందని నేతలు భావించారు. కానీ వ్యతిరేక ఫలితాలు వచ్చాయి?ఇక్కడ పార్టీ గట్టిగా ఉన్న కనీసం రెండవ స్థానంలో కూడా నిలబడలేదు. కరీంనగర్ పార్లమెంటు ఫరిధిలో ఏడు అసెంబ్లీలలో ఎక్కడ కూడా పోటీ ఇవ్వలేక పోయింది?. బిఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్లలో కూడా అదే పరిస్థితి కనిపించింది. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ అసెంబ్లీలొ కనీస ఓట్లు కూడా సాధించలేక పోయింది. మూడవస్థానానికే పరిమితం అయ్యింది. బిఅర్ఎస్ ఎమ్మెల్యే ఉన్న హుజురాబాద్ లోకూడా మూడవస్థానానికే పరిమితం అయ్యింది. ఒకప్పుడు క్యాడర్,లీడర్ లతో బలంగా ఉన్న బిఅర్ఎస్ ఇప్పుడు మూడవస్థానానికే పరిమితం కావడంతో క్యాడర్ అంతా అయోమయానికి గురి అవుతుంది. అయితే ఇది తాత్కలిక అపజయమేనని,స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా ఏమిటో చూపిస్తామని బిఅర్ఎస్ నేతలు అంటున్నారు. ఇప్పటి నుంచే స్థానిక ఎన్నికల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు.

# సమిష్టి పోరాటంతోనే తెలంగాణ ఏర్పాటు

**ఏ ఒక్కరి వల్లనో రాష్ట్రం ఏర్పడలేదు**

**మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్**

ములుగు: కేసీఆర్ ఒక్కడితో తెలంగాణ రాలేదని, తామంతా పోరాడితేనే సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ అన్నారు. మేమందరం పార్లమెంటులో కొట్లాడితే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో మరో 25 ఏళ్ల పాటు కాంగ్రెస్‌ను నిలబెట్టాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తోందని అన్నారు. ములుగు జిల్లాలో జరిగిన ఇందిరమ్మ మహిళ పట్టాల పంపిణీ కార్యక్రమం సభ రాజకీయ వ్యాఖ్యలతో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, ఎంపీ బలరాం నాయక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.అయితే, ఈ సభలో ఎంపీ బలరాం నాయక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గిరిజన యూనివర్సిటీకి ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు వస్తున్నాయి. మొత్తం 800 కోట్ల నిధులు తీసుకువస్తున్నాం అని అన్నారు. మారుమూల గ్రామాలకు బ్రిడ్జిలు నిర్మించేందుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అలాగే ఆయన

హరితహారం పథకంపై సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. హరితహారం పేరుతో హరీష్ రావు 35 వేల కోట్ల రూపాయలు తినేశారు. నేను దీనిని నిరూపించగలను, హరీష్ రావు సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. పైసలు తిన్నందువల్లే కేసుల్లో తిరుగుతున్నారు అంటూ విమర్శలు గుప్పించారు. అకాగే తెలంగాణ ఏర్పాటుపై కూడా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ..

అందరం కలసి కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. ఇదేదో కెసిఆర్ కొట్లాడితేనే రాలేదన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని నా పరిధిలో ఉన్న రెండు మండలాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత సీతక్కదే అని స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు ప్రస్తుతం మార్కెట్ ధర రూ.60 ఉన్న సన్నబియ్యం ఉచితంగా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ సామాజిక సంకల్పానికి నిదర్శనమని అన్నారు.

# మత్తెక్కించేస్తున్న శాలిని పాండే

శాలిని పాండే తరవాత పెద్దగా సినిమాల్లో కనిపించలేదు. బాలీవుడ్‌లో మాత్రం అవకాశాలు దక్కించుకుంటోంది. ఈ మధ్య ఈ అమ్మడు తన ఎక్స్‌పోజింగ్‌తో కుర్రకారును మత్తెక్కిస్తోంది. తాజాగా శాలిని ఫోటోలు హాట్‌హాట్‌గా మారాయి.




# కుబేర నుంచి డుండుం పాట విడుదల




నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న కాంబినేషన్‌లో టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు. జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచిన మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన పాటలు, గ్లిమ్స్ టీ-జర్ మూవీపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఈనేపథ్యంలో ఈ చిత్రం నుంచి పీపీ డుండుండుం అంటూ కథానాయిక రష్మికపై చిత్రీకరించిన వీడియో సాంగ్‌ను మేకర్స్ బుధవారం ఉదయం విడుదల చేశారు. చైతన్య పింగళి సాహిత్యం అందించిన ఈ పాటను మంగ్లీ సోదరి ఇంద్రావతి చౌహాన్ ఆలపించగా రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చాడు. ఈ పాట వింటుంటే మరో హిట్ అవడమే గాక సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటుందని నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఉస్తాద్ రెగ్యులర్ షూటింగ్




ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రం డబ్బింగ్ పనులు ముగించారు పవన్ కల్యాణ్. ఇప్పుడు ఆయన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ మంగళవారం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో మొదలైంది. పవన్‌కల్యాణ్‌తో పాటు- ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ సాగనుంది. ఈ చిత్రంలో పవన్‌కు జోడీగా శ్రీలీల నటిస్తున్నారు. గతంలో పవన్‌కల్యాణ్‌తో 'గబ్బర్‌సింగ్' లాంటి బ్లాక్‌బస్టర్‌ను తెరకెక్కించిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: అయనంక బోస్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. పవన్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. పవన్ కళ్యాణ్‌తో పాటు- సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్-, లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు.

# రిలీజ్‌కురెడీ అయిన నిశ్శబ్ద



మనోజ్ కుమార్, ఆశిత రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా నిశ్శబ్ద చిత్రాన్ని శ్రీరిషి సాయి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రమణమూర్తి తంగెళ్లపల్లి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న నిశ్శబ్ద సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మంగళవారం నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర టీజర్ ను హైదరాబాద్‌లో ఘనం గా రిలీజ్ చేశారు. అనంతరం చిత్రబృందం కేక్ కట్ చేసి నిర్మాత శ్రీనివాస్ బర్త్ డే సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో యువ హీరోలు కృష్ణ, సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ 'నిశ్శబ్ద టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా.సినిమా కూడా అంతే బాగుంటు-ంది. త్వరలోనే మా మూవీని థియేటర్స్ లోకి తీసుకొస్తాం. ఇంకా నాలుగైదు ఆసక్తికరమైన మూవీస్ మా ప్రొడక్షన్ నుంచి రాబోతున్నాయి. ప్రస్తుతం ఆ చిత్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి'అని అన్నారు. డైరెక్టర్ రమణమూర్తి తంగెళ్లపల్లి (శపశశపషసషతా ఃశగ్గ!÷శూశె) మాట్లాడుతూ 'నిశ్శబ్ద చిత్రాన్ని హారర్‌గా థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నాను. ఈ సినిమా చేసే క్రమంలో ప్రొడ్యూసర్ శ్రీనివాస్ ఎంతో సపోర్ట్ అందించారు . అందరి ఆదరణతో 'నిశ్శబ్ద' సినిమా త్వరలోనే థి యేటర్స్‌లోకి వచ్చి మంచి విజయాన్ని సాధిస్తుందని ఆశిస్తున్నా'అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ని ర్మాత ఎం. సంధ్యారాణి, హీరో మనోజ్ కుమార్, హీరోయిన్ ఆశితరెడ్డి, సూర్య, నాగలక్ష్మిపాల్గొన్నారు.

# న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'సయారా'



యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ మీద మోహిత్ సూరి తెరకెక్కిస్తున్న న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'సయారా'.ఈ మూవీతో అహాన్ పాండే తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో అనీత్ పద్దా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన 'సయారా' టీజర్, టైటిల్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. ఇదొక న్యూ ఏజ్ లవ్ స్టోరీ అని, నేటి ట్రెండ్‌కి, యూత్‌ని అద్దం పట్టేలా ఉందని టీజర్ చూస్తే అర్థం అవుతుంది. తాజాగా సయారా నుంచి రెండో పాటను రిలీజ్ చేశారు. 'బర్బాద్' అంటూ సాగే ఈ పాటను యంగ్ సెన్సేషన్ జుబి న్ ఆలపించారు. ఈ పాటకు ది రిష్ సాహిత్యా న్ని అందించడమే కాకుండా బాణీని సమకూర్చారు. ఇక ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ కోసం జుబిన్‌ను ఎంచుకోవ డానికి ప్రత్యేక కారణం ఉందని దర్శకుడు మోహిత్ తెలిపారు. ఈ మేరకు మోహిత్ మాట్లాడుతూ.. 'ప్రేమ పాట ల్ని పాడేందుకు ప్రతీ తరంలో ఓ గాయకుడు పుట్టు-కొస్తారు. ఈ తరానికి జుబిన్ అలాంటి ఓ గ్రేట్ సింగర్. సయారా ఆల్బమ్‌లో జుబిన్ ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ట్రాక్ పాడాలని నేను అనుకున్నాను. నేను బర్బాద్ ట్యూన్ విన్నప్పుడు జుబిన్ గాత్రం సరిగ్గా సరిపోతుందని భావించాను. ఆయన గొంతులో ఇలాంటి రొమాంటిక్ లవ్ సాంగ్స్ ఇంకా ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి. సయారా -టైటిల్ ట్రాక్‌కి మాకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత మళ్లీ ఇలా 'బర్బాద్'ను తీసుకు వస్తున్నాం. ఈ పాటకి కూడా ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నాము'

# లేడీ డాన్‌గా అనుష్క

కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్వకత్వంలో రాబోయే 'ఖైదీ 2' పట్టాలెక్కడానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుందట. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా ఉంటాయి. అయితే ఖైదీ 2 చిత్రంలో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు- సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటు-ంది. పాత్ర రగ్గడ్‌గా..రఫ్‌గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. అందుకోసం అనుష్క అదనంగా కష్టపడాల్సి ఉంటు-ంది. లోకేష్ డెన్‌లోకి ప్రవేశిస్తే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకుంటుంది.





# బన్నీ కథతో..ఎన్టీఆర్ సినిమా రూట్ మార్చిన దర్శకుడు త్రివిక్రమ్

ప్రస్తుతం గత కొన్నిరోజులుగా త్రివిక్రమ్ తరువాతి ప్రాజెక్ట్స్ గురించే చర్చ నడుస్తోంది. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్,. త్రివిక్రమ్‌తో ఒక సినిమా చేయాల్సి ఉంది. డైనమిక్ ద్యూ అనే పేరుతో బన్నీ - త్రివిక్రమ్ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు కూడా. ఇక పుష్ప 2 తరువాత.. బన్నీ, అట్లీ సినిమాను ఓకే చేయడంతో పాటు పట్టాలు కూడా ఎక్కించేశాడు. అట్లీ- సినిమా అవ్వడానికి దాదాపు ఏడాది పడుతుంది. ఈలోపు గురూజీ.. ఎప్పటినుంచో వెంకటేష్ తో ఒక సినిమా చేయాలనుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు ఆ సినిమాను పట్టాలెక్కించి పనిలో ఉన్నాడు. ఇక ఇది కాకుండా రామ్ చరణ్ తో కూడా మరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే చరణ్ కు కథ వినిపించడం, ఆయన ఓకే చెప్పడం కూడా జరిగిందట. అయితే చరణ్ తో సినిమా అనేసరికి.. అది బన్నీకి వినిపించిన కథనే అని టాక్ నడిచింది. అందుతున్న సమాచారం ప్రకారం.. చరణ్ కు గురూజీ చెప్పిన కథ బన్నీది కాదట. అది పూర్తిగా వేరని తెలుస్తోంది. ఇక బన్నీకి చెప్పిన కథను త్రివిక్రమ్.. ఎన్టీఆర్ కు చెప్పడానికి రెడీ అయ్యినట్లు- తెలుస్తోంది. అట్లీ- సినిమా తరువాత అయినా త్రివిక్రమ్ సినిమాకు బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా అనే నమ్మకం లేదు. దీంతో బన్నీతో సినిమాను క్యాన్సిల్ చేసుకొని ఆ కథను ఎన్టీఆర్ తో చేయాలని చూస్తున్నాడని టాక్. మైథలాజికల్ జోనర్ కాబట్టి.. ఎన్టీఆర్ బాగా సెట్ అవుతాడని, ఈ కథకు ఎన్టీఆర్ కూడా ఓకే చెప్పేలా ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబోలో అరవింద సమేత లాంటి హిట్ పడింది. ఇప్పుడు ఈ కాంబో రిపీట్ అవుతుంది. ఈ ఏడాదిలోనే గురూజీ.. వెంకటేష్ మూవీని పట్టాలెక్కిస్తాడు. అది వచ్చే ఏడాదికి రిలీజ్ అవుతుంది. దీని తరువాత చరణ్ మూవీ. ఒకవేళ చరణ్ కనుక బిజీగా ఉంటే.. ఎన్టీఆర్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నాడట త్రివిక్రమ్. ఇంకోపక్క ఎన్టీఆర్ .. వార్ 2 ను ముగించి ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా కూడా వచ్చే ఏడాదిలోపు పూర్తి అవుతుంది. ఎన్టీఆర్ కనుక గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. వచ్చే ఏడాదిలోనే ఈ సినిమా పట్టాలెక్కేస్తోంది. మరి ఎన్టీఆర్-త్రివిక్రమ్ కాంబో రిపీట్ అవుతుందో లేదో చూడాలి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,